RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 66 పేజీలు: 08 గురువారం21 ఆగస్టు2025

# 21 ఏళ్లకే సీఎం..?

## ముఖ్యమంత్రి రేవంత్ సంచలన వ్యాఖ్యలు



ప్రజా గొంతుక డెస్క్ శాసనసభకు పోటీ చేసే అభ్యర్థుల వయస్సును 21 ఏళ్లుగా నిర్ణయిస్తే సరిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఅభిప్రాయపడ్డారు.ఓటు హక్కు పొందడానికి 21 ఏళ్లు నిండాలన్న నిబంధన ఉన్నప్పుడు ఎన్నికల్లో పోటీకి కనీస వయో పరిమితిని 25 ఏళ్లుగా నిర్ణయించారని తెలిపారు. ఆ తర్వాత ఓటు హక్కు పొందడానికి ఉండాల్సిన వయసును మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 18 ఏళ్లకు తగ్గించారని చెప్పారు. పార్లమెంటుకు పోటీకి 25 ఏళ్లు నిండాలన్న నిబంధన ఉన్నా.. శాసనసభకు పోటీ చేయడానికి నిండాల్సిన వయసును 21 ఏళ్లకు తగ్గించాలనిఅభిప్రాయపడ్డారుఇందుకోసం తెలంగాణ శాసనసభ ప్రయత్నిస్తుందని, రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యాక ఈ మేరకు శాసనసభలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, దేశ సమగ్రత కాపాడేందుకు ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లకు పునాది వేసింది, దేశానికి కంప్యూటర్ పరిచయం చేసింది, టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది రాజీవ్‌గాంధీనేనని సీఎం ఈ సందర్భంగా అన్నారు



# వైర్లు కట్ చేయొద్దు..

## ఎస్పీడీసీఎల్‌తో కేబుల్ ఆపరేటర్ల చర్చలు

ప్రజా గొంతుక డెస్క్ బుధవారం మరోసారి టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీతో కేబుల్ ఆపరేటర్ల జేఏసీ నేతలు చర్చలు జరిపారు.అనంతరం ఈ సమావేశంపై టీజీ ఇంటర్నెట్ ప్రొవైడర్ ప్రెసిడెంట్ సతీష్‌బాబు మీడియాతో మాట్లాడుతూ.. టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీతో కేబుల్ ఆపరేటర్లు చర్చలు సఫలం అయినట్లు క్లారిటీ ఇచ్చారు. కేబుల్, ఇంటర్నెట్ వైర్లను కట్ చేయొద్దనే డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వెల్లడించారు. రన్నింగ్‌లో ఉన్న కేబుల్, ఇంటర్నెట్ వైర్లను ఒకే బంచింగ్ విధానంలో తీసుకురావాలని చెప్పినట్లు వెల్లడించారు. నగర సుందరీకరణకు మేము కూడా అంగీకరిస్తామని టీజీ ఇంటర్నెట్ ప్రొవైడర్ ప్రెసిడెంట్ సతీష్‌బాబు తెలిపారు



# మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్..

## భారీగా పెరిగిన దరఖాస్తు ఫీజు..!

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో వైన్స్ షాపు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్త లైసెన్సులను లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.



# ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై దాడి

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై దాడి జరిగింది. బుధవారం ఉదయం అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయి'(ప్రజావాణి) కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి ఆమె దగ్గరికి వచ్చి..కొన్ని పేపర్లు అందజేశాడు. హఠాత్తుగా ఆమె చేయి పట్టుకుని తనవైపు లాక్కునేందుకు ప్రయత్నించాడు.ఈ క్రమంలో పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో సీఎం తలకు స్వల్ప గాయమైంది. అక్కడ ఉన్నవారు అతడిని బంధించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని హత్యాయత్నం కేసు నమోదుచేశారు



# యూరియా ఇస్తే మా మద్దతు ఇస్తాం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర రైతులకు కావాల్సిన రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సెప్టెంబర్ 9 లోపు ఇచ్చిన పార్టీకే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో సీఎం రేవంత్రెడ్డి అసమర్థత వల్లే ఎరువుల కొరత ఏర్పడిందనీ, ప్రతి గ్రామంలో రైతులు క్యూ లైన్లోగంటల తరబడి వేచి ఉండి మరీ కొనుగోలు చేస్తున్నారన్నారు. యూరియాను అక్రమ పద్ధతుల్లో తరలించి కాంగ్రెస్ నాయకులే బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారనీ, దీనిపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎరువుల కొరతపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన కోరారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం21 ఆగస్టు2025



# పోతుల బోగుడ రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 20 : మెదక్ జిల్లా. శివంపేట మండలం పోతుల బోగుడ వద్ద గత మూడు రోజుల క్రితం భారీ వర్షానికి రోడ్డు తిరగడంతో అధికారులు స్పందించారు. శివంపేట – వెల్దుర్తి మధ్య రోడ్డు తెగిపోయిన ప్రాంతంలో మరమత్తు పనులు ప్రారంభించారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా వెంటనే స్పందించిన అధికారులు రోడ్డు మరవత్తు పనులను పూర్తి చేశారు ప్రజలకు ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ రోజ్ ఆదేశాల మేరకు రోడ్డు పనులు నిర్వహించినట్లు తెలిపారు.




# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

ప్రజా గొంతుక న్యూసు/చౌటుప్పల్చౌటుప్పల పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక్ భవనం లో భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ రాజీవ్ ట్రస్టు కోశాధికారి మహమ్మద్ ఖయ్యూం సభ్యులు నల్ల నరసింహ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.కె జానీ బాబు మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ ఓబీసెల్ అధ్యక్షులు ఆవుల యేసు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాని గోపాల్ మహమ్మద్ ఎజాస్ వీరమల్ల సత్తయ్య ఊదరి యాదయ్య కంచర్ల జంగయ్య బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం ఆగస్టు (20) ప్రజా గొంతుక, న్యూస్ రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, ఈ రోజు వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వర్ధ మాజీ భారత ప్రధాని మన ప్రియతమా నేత భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి కేక్ కట్ చేసి ఘన నివాళు లు అర్పించి న వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ గారు, మరియు కాంగ్రెస్ పార్టీ పి ఎ సి చైర్మన్ చిడం మోహనరావు, గారుములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ గారు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి గారు, బ్లాక్ అద్యక్షులు చిడం శివ గారు, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను గారు,కిసాన్ సెల్ అధ్యక్షులు కళాధర్ గారు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ గారు, బాలసాని వేణు గారు, సీతాదేవి గారు,చిట్టెం వాసు గారు,యువ నాయకులు రవి విజయ్ కిరణ్ నాగేశ్వరావు శ్రీను మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



వెంకటాపురం ఆగస్టు 20 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల, కేంద్రంలోని పట్టణ శివారు ప్రాంతం, కనకదుర్గమ్మ గుడి వర్ధ భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారి బీ.టీ రోడ్డు అంచు వరకు మట్టి ఉరిపోఇంది. భారీ వర్షాలకు రోడ్డుపై నుండి వరద నీరు వచ్చి క్రమ, క్రమంగా, బీటీ రోడ్డు అడుగుభాగం నుండి మట్టి ఊర్లి పోతుండటంతో పెద్ద గొయ్యి ఏర్పడింది. గతంలో ఇక్కడ గొయ్యి ఏర్పడడంతో ఆర్ అండ్ బి అధికారులు తూతూ మంత్రంగా ఒక ట్రాక్టర్ ట్రక్కు గ్రావెల్ పోసి, తర్వాత చూద్దాంలే అంటూ రోడ్డు అంచు గొయ్యి వద్ద తాత్కాలికంగా కర్రలు కట్టారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపై నుండి ప్రవహిస్తూ రోడ్డు కిందకు నీరు వెళ్ళిపోతున్నది. ప్రతినిత్యం వందనాలు ఇసుక లారీలు ఇతర వాహనాలు ఎస్. హెచ్. నెం.12 రహదారి పైనుండి వరంగల్, ఇటు, చర్ల భద్రాచలం కు వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. పెను ప్రమాదంగా మారిన ఈ గొయ్యి నీ వెంటనే పూడ్చిచ్చకపోతే, భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంకటాపురం ఆర్ అండ్ బి సెక్షన్ లో విధులు నిర్వహించవలసిన ఇంజనీరింగ్అధికారులు, పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉంటూ, ఆర్ అండ్ బి. గ్యాంగ్ మెన్ లే ఇంజనీరింగ్ అధికారుల పాత్ర పోషిస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ములుగు జిల్లా కలెక్టర్ వెంటనే పెను ప్రమాదంగా మారిన గోతిని పూడ్చివేసి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు పత్రికా ముఖంగా ములుగు జిల్లా కలెక్టర్ కు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

# అలుగు పారుతున్న శివంపేట పెద్ద చెరువు

## గంగమ్మకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన నవీన్ గుప్త.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 20:మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని పెద్ద చెరువు నిండుకుండలా నుండి అలుగు పారుతున్న సందర్భంగా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో గంగమ్మకు తేప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారాల గణేష్, పిఎన్జి యువసేన సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.



# కూలిన ఇంటిని పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి స్వప్న

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు20//హత్నూర మండలం కాసాల గ్రామంలో గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామానికి చెందిన పాతూరి కుమార్ ఇంటి కప్పుకులిపోయింది.సమాచారం తెలుసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న కూలిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకా రెండుమూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎవరైనా శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసిస్తున్న వారు ఉంటే వాళ్ళ కు గ్రామపంచాయతీ,లేదా ఏదైనా సంఘ భవనాలలో పునరావాసం కల్పిస్తామని ఆమె తెలిపారు.పాతూరి కుమార్ కూలిన ఇంటి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగే విధంగా చూస్తా మన్నారు.




# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## మండల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు చౌడపు వెంకటేష్ గౌడ్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గణ నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మండల్ కో-ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, మాజీ ఉపసర్పంచ్ గుంద్ర సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, మోటై రమేష్, బుక్క పాండురంగారెడ్డి, ఎడ్ల కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, గాదె కుమార్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్, నిరంజన్, నవీన్ కుమార్, చందం శ్రీకాంత్, సంతోష్, వెంకటరమణ, మహేందర్, రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల శివ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రక్తవీర్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు..

## అవార్డును అందజేసిన లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్త..



కామారెడ్డి.ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అశోక హోటల్ లో నిర్వహించిన జాతీయ రక్తవీర్ పురస్కారాల కార్యక్రమంలో భాగంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు వ్యక్తిగతంగా 77 సార్లు,తలసేమియా చిన్నారుల కోసం నాలుగు వేలకు పైగా రక్తాన్ని సేకరించి అందజేసినందుకు గాను జాతీయ రక్తవీర్ పురస్కారాన్ని లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్త, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త లు అందజేయడం జరిగింది.




# రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ త్రీ కే రన్ లో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ యువత డ్రగ్స్ కి మద్యపానానికి అలవాటు కాకూడదని స్కూలు అయిపోయిన వెంటనే గ్రౌండ్లకు పరుగులు తీయాలని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ముందు సాగాలని కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో మద్యపానాన్ని మానండి క్రీడలకు ప్రోత్సాహంగా రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ 3 కే రన్ మాజీ ప్రధాని రాహుల్ గాంధీ జయంతి సందర్భంగా త్రీ కే రన్ పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి , ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్%ఉ%రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ శివసేనా రెడ్డి ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి కొత్తపేట్ ఓమ్ని హాస్పిటల్ నుండి ఇండోర్ స్టేడియం వరకు రన్ వే కార్యక్రమంలో పాల్గొన్నారు ...ఈ కార్యక్రమంలో క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీల డైరెక్టర్లు, మహిళా, సేవాదళ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...



# సెక్రటరీకి పూర్తి అధనపు భాద్యతలు

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:20నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం పంచాయతీ అధికారిగా మదారిగూడెం గ్రామ పంచాయతీ సెక్రటరీ గనపురం నిరంజన్ కి పూర్తి అధనపు భాద్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది,ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయం లో ఆర్డర్స్ ఎంపీడీఓ సుజాత అందజేస్తు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ లు రియాజ్,బాలరాజు,రాజు, సంతోష్,గిరి,మధు, సునీత,మల్లీశ్వరి,సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79 జయంతి

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 20)స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79 వ జయంతి సందర్భంగాటేక్మాల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో అయన చిత్ర పటానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అయన చేసిన సేవలు గుర్తు చేసుకోవడం జరిగింది రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని మండల నాయకులు గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్ మాజీ సర్పంచ్ పాపయ్య కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ భక్తుల కిషోర్ ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి మహేష్ రెడ్డి మండల నాయకులు తలారి అవినాష్ సాగర్ కాంతం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## భక్తి సౌరభంగా శ్రీ వెంకటేశ్వర స్వామి మహాకుంభప్రోక్షణ

### ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్ నగర్. ప్రజా గొంతుకషాద్‌నగర్ మండలం జానంపేట గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభప్రోక్షణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. ఈ పుణ్య సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ మహోత్సవాలను మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్వర్యంలో నిర్వాహకులు చక్కగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి టిటిడి బోర్డు సభ్యుడు నర్సి రెడ్డి, అందే బాబయ్య, వంకాయల నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కానుగ అనంతయ్య, చింటూ ప్రతాపరెడ్డి, వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.అలాగే ఒగ్గు కిషోర్, జయంత్ రెడ్డి, పాతూరి వెంకట రావు, సాయి ఈశ్వర్, నందిగామ శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, మోహన్ రెడ్డి, దినేష్ సాగర్, పాండు, జ్ఞానేశ్వర్ తదితర ప్రముఖులు కూడా పాల్గొని పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తి పరిమళాలతో నిండిపోయింది. భక్తుల రాకపోకలతో జానంపేట ఊరు పుణ్యక్షేత్రంగా మారింది.

## ఫాదర్ అఫ్ డిజిటల్ ఇండియా గారాజీవ్ గాంధీ



ప్రజాగొంతుక ( మెదక్ ప్రతినిధి ఆగస్టు 20 )స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79 జయంతిని పురస్కరించుకొని తన నివాసం లో అయన చిత్ర పటానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అయన చేసిన సేవలు గుర్తు చేసుకోవడం జరిగింది రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని మండల నాయకులు గుర్తు చేసుకున్నారు.



## సత్యం న్యాయం ఆధారంగా మంచి సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆగస్టు 20 జాతీయ శాస్త్రీయ దృక్పథ దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో వైజ్ఞానిక సదస్సు జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ హెచ్ ప్రకారం ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథం,మానవతా స్ఫూర్తి, సత్యాన్వేషణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు మూఢనమ్మకాల నిర్మూలనపై విద్యార్థుల సందేహాలను ఉపాధ్యాయులు కవితా దేవి,సురేష్,పద్మజ,ప్రసన్నలు శాస్త్రీయంగా వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సత్యం న్యాయం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారు.సదస్సులో రాజమ్మ,సుధీర్ రెడ్డి,రమ్యశ్రీలు పాల్గొన్నారు....

## "వేవ్ సెలూన్"ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ త్రి మంకీస్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వేవ్ సెలూన్ ను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, యజమానులు అన్నెం కృష్ణ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, చంద్ర శేఖర్, మధులతో కలిసి ప్రారంభించారు.అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ను నాయకులను సన్మానించిన నిర్వాహకులు ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరెడ్డి, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ పవన్, నర్సింహా నాయక్, దత్తు జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఉపేందర్, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు తిరుపతి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్నది మాస్టర్ డిగ్రీ చేసేది కూరగాయల వ్యాపారం

### ఆదర్శంగా నిలిచిన మిరియాల లక్ష్మయ్య



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 20/ చుంచుపల్లి : భద్రాద్రి కొత్తగూడెం చదువుకు, వృత్తికి సంబంధం లేని వ్యాపారంలోకి దిగి, కష్టాలను జయించి, నలుగురికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి మిరియాల లక్ష్మయ్య. చంద్రుగొండ మండలంలో నివాసం ఉంటూ తన భార్యతో పాటు ఇద్దరు ఎంఏ, బీఈడీ పట్టభద్రులుగా ఉండి, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలని కలలు కన్నారు. కానీ కరోనా కష్టకాలం వారి జీవితాన్ని ఊహించని మలుపు తిప్పింది. ఆ క్లిష్ట పరిస్థితుల్లో, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా, ధైర్యంగా నిలిచి కూరగాయల వ్యాపారాన్ని ప్రారంభించి, విజయపథంలో పయనిస్తున్నారు.చంద్రుగొండలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన లక్ష్మయ్య, కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. కొత్తగూడెంలోని రామచంద్ర ఉన్నత పాఠశాల నుంచి డిగ్రీ పట్టా పొందిన ఆయన, నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ పట్టా అందుకున్నారు. ఆ తర్వాత సంగారెడ్డిలో బీఈడీ పూర్తి చేసి, ఉపాధ్యాయ వృత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారు.చదువు పూర్తి అయిన తర్వాత కొన్ని సంవత్సరాలు విద్యా వాలంటీర్‌గా, ఆపై ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. అయితే, కరోనా మహమ్మారి కారణంగా పాఠశాలలు మూతబడటంతో, ఉద్యోగం కోల్పోయారు. కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారింది. భార్య కౌసల్య కూడా ఎంఏ, బీఈడీ పట్టభద్రురాలైనప్పటికీ, సరైన ఉద్యోగం దొరకలేదు. ఈ క్లిష్ట సమయంలో, చేతిలో పనిలేక, ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి కష్టసమయంలో ధైర్యం కోల్పోకుండా, కొత్త మార్గాన్ని అన్వేషించారు లక్ష్మయ్య. చంద్రుగొండ నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న రుద్రంపూర్ గ్రామంలో కూరగాయల వ్యాపారాన్ని ప్రారంభించారు. తన విద్యా అర్హతలను పక్కన పెట్టి, శ్రమను నమ్ముకొని ముందుకు సాగారు. కష్టపడి పని చేసి, నిజాయితీతో వ్యాపారం చేయడం ద్వారా తక్కువ కాలంలోనే స్థానికుల మన్ననలు పొందారు. ఈ రోజుల్లో చాలామంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ నిరాశలో కూరుకుపోతున్నారు. కానీ లక్ష్మయ్య మాత్రం పరిస్థితులకు లొంగిపోకుండా, స్వయం ఉపాధిని ఎంచుకొని విజయవంతమయ్యారు. ఈయన ప్రయాణం కేవలం ఒక కుటుంబానికే కాకుండా, ఉద్యోగాలు దొరకక ఇబ్బందులు పడుతున్న నలుగురు నిరుద్యోగులకు ఆదర్శంగా నిలిచింది. కష్టపడితే ఏ రంగంలోనైనా రాణించవచ్చని, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే విజయం తప్పక లభిస్తుందని లక్ష్మయ్య నిరూపించారు.

# మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 20/ చుంచుపల్లి :భద్రాద్రికొత్తగూడెంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.ఎస్.పి పర్యవేక్షించగా, టూ టౌన్ సీఐ ప్రతాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి మాట్లాడుతూ, నేటి యువత ముఖ్యంగా విద్యార్థులు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎలా జాగ్రత్తపడాలో వివరించారు. ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీల సమయంలో ఎదురయ్యే మోసాలు, నకిలీ ఉద్యోగాల ఆఫర్లు, ఓటీపీ షేరింగ్ వల్ల కలిగే ప్రమాదాలు వంటి వాటి గురించి విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. ఇటువంటి మోసాలకు గురైనప్పుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న మత్తు పదార్థాల వినియోగంపై హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి వంటివి కేవలం వ్యక్తిగత జీవితానికే కాకుండా, కుటుంబాల శాంతికి కూడా ఎలా విఘాతం కలిగిస్తాయో ఉదాహరణలతో వివరించారు. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్య సమస్యలు, నేర ప్రవృత్తి పెరగడం వంటి దుష్ప్రభావాలు ఉంటాయని, వాటికి దూరంగా ఉండాలని కోరారు. కళాశాల యాజమాన్యం మరియు పోలీసులు కలిసి విద్యార్థులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు.ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులలో తీవ్రమైన ఆలోచన రేకెత్తించింది. సైబర్ మోసాలు, డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడింది. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని విద్యార్థులు కోరారు. ఇది పోలీసులకు, విద్యార్థులకు మధ్య మంచి సంబంధాలు ఏర్పడటానికి దోహదపడింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి,2 టౌన్ సీఐ ప్రతాప్, ఎస్సై కిషోర్, ఎస్సై కాన్, పోలీసు సిబ్బంది, ప్రిన్సిపల్ కొత్త శోభన్ బాబు, గోనెల రమేష్, కే శోభన్ బాబు, బి రాము, జాన్ రోజరియా, సిబ్బంది... పాల్గొన్నారు



## రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు..




ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:- ఆగస్టు 20రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఖేల్ ఉత్సవ్ రన్‌లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరిఆల్ ఇండియా రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖేల్ ఉత్సవ్ రన్ ఘనంగామాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ రన్ లో తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.



ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ మధుయాష్కి గౌడ్ గారు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా శ్రీ వెంకటేశ్వర్లు గారు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

### రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీ జూన్లోని స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతిని పురస్కరించుకొని పలువురు ఆయన విగ్రహానికి పూల మాలలేచి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు మాట్లాడుతూ భారతదేశ%శీ% ఆధునీకరణ వైపుగా మళ్ళించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ గారని,ఆయన హయాంలో ఐటీ సెక్టార్, యువతకు ఓటు హక్కును 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాలకు మర్చి ప్రజాస్వామ్యం లో భాగం చేసారని, టెలికామ్, విద్య, వ్యవసాయ రంగాలలో విప్లవత్మక మార్పులకు రాజీవ్ గాంధీ ఆధ్యుడు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత రెండు వారాల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ యంత్రాంగము అలెర్టా ఉండి మునిసిపల్ సిబ్బందితో మున్సిపాలిటీలో ఉన్న కాల్వర్టులు, కాలువలు, నీటినిల్వ ప్రదేశాలు, ముంపు ప్రాంతాలకు తక్షణ రక్షణ చర్యలను చేపట్టినట్లుగా ఈ సందర్భంగా గుర్తు చేసారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రెండవ వార్డ్ మహిళ బింగి లత కి అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ, గాండ్ల సమ్మయ్య,శ్యామ్ గౌడ్,పుల్లూరి కళ్యాణ్, గోపు రాజం, బత్తుల వేణు, బుడిగే శ్రీను, బొద్దుల ప్రేంసాగర్,కట్ల రమేష్,నేరెళ్ల చంద్రయ్య,జోగులా వెంకటేశ్వర్లు,బోనగిరి రవీందర్,ములుపోజు భాస్కర్,బత్తుల శ్రీనివాస్, రామకృష్ణ,రామ్ సాయి,పందిరి లింగయ్య, బింగి రమేష్,మల్లేష్,కనుకుంట్ల కనకయ్య,మహిళ నాయకురాలు శారద, కమల,లత తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం21 ఆగస్టు2025

## విద్యుత్ ఆఫీసర్లకు ట్రాన్స్ ఫార్మర్లపై ఇంత నిర్లక్ష్యమా ఆగ్రహం వ్యక్తం చేసిన వడ్వాట్ గ్రామస్తులు



ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:-ఆగస్టు-20నారాయణపేట జిల్లా మాగనూరు మండలం వడ్వట్ లో అడవి సత్యారం. కొల్పూర్. మందిపాల్ . పోయే రూట్ లోఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మమర్ ప్రమాదంగా మారింది రోడ్ పక్కనే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు పిల్లలు జనసంచంలో ఉన్న ట్రాన్స్ పర్మర్ చేతికి అందే ఎత్తులో పిన్సింగ్ లేకుండ వుండటంతో పశువులు గ్రామస్తులకు ప్రమాధం పొంచివుంది ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ఆఫీసర్లు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు ట్రాన్స్ ఫార్మర్ కు కొత్త గద్దె నిర్మించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి..




ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు20// రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో ని అన్ని గ్రామాల్లో వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలని హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు కాపీ సమర్పించాలన్నారు. ప్రధాన రోడ్లలో మండపాలను ఏర్పాటు చేయవద్దని, రహదారులను క్లియర్గా ఉంచాలన్నారు. విద్యుత్ కనెక్షన్ సురక్షి తంగా అమర్చాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైనచర్యలు తీసుకోవా లన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్నా హత్నూర పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656752 కు ఫోన్ చేసి అలాగే గ్రామాల్లో విలేజ్ పోలీస్ ఆఫీసరు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవాలని సూచించారు. అదేవిధంగా పోలీసుల తక్షణ సహాయం కోసం డయల్ 100కి కాల్ చేసి ఉపయోగించుకోవాలని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

## భారత దేశ ఐటీ పితామహుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ



ప్రజాగొంతుక . ప్రతినిధి కరుణాకర్/రామారెడ్డి ఆగస్టు 20 )భైరయ్య యాదవ్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79 జయంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించడం జరిగింది అయన చేసిన సేవలు గుర్తు చేసుకోవడం జరిగింది రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని మండల నాయకులు గుర్తు చేసుకున్నారు.



## బాచుపల్లిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బుధవారం మాజీ ప్రధాని స్వర్గీయ కి. శే రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘణ నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అంనతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ అని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు.దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎమ్సీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి,ఐఎన్టీయుసీ నాయకులు నర్సింగ్ రావు, మల్లికార్జున్ , శామీర్పేట్ ప్రకాష్ , ఎండి ఉస్మాన్, షఫీ, దుద్దు రాహుల్, శైలజ, చంద్రకళ తదితరులు పాల్గొన్నార

## తాడ్వాయి మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన. జిల్లా కలెక్టర్

కామారెడ్డి.ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి 20 ఆగస్టు 2025 ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారు మమత నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకోవాలని లబ్ధిదారుకు సూచించారు. అదేవిధంగా ఈ గ్రామంలో 32 ఇండ్లు మంజూరు కాగా 12 ఇండ్లకు మార్కౌట్ ఇవ్వడం జరిగిందని వాటిలో మూడు ఇండ్లు బేస్మెంట్ లెవెల్, ఒక ఇల్లు రూఫ్ లెవెల్ వరకు నిర్మాణం జరిగాయని ఇప్పుడు ముహూర్తాలు బాగున్నందున మిగతా లబ్ద దారులు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి కొరత రాకుండా స్థానికంగా ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని, మండల స్థాయి అధికారుల కమిటీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వాడే వస్తువుల ధరలను కంట్రోల్లో ఉంచి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సంతాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను పరిశీలించి ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి సమస్య రాకుండా అధికారులు దగ్గరుండి పరివేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి విజయపాల్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, ఎంపీడీవో సాజిద్ అలీ, మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

## గంటల తరబడి నిరీక్షణ సుమారు 200 మంది రైతులు లైన్




ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి సొసైటీ ఆఫీసులో ఈ రోజు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు క్యూ లైన్ లో సుమారు 200 మంది రైతులు యూరియా బస్తాల కోసం క్యూ లైన్ లో ఉన్నారు మహిళ రైతులు వృద్ధులు యువకులు గంటల తరబడి ఉన్నప్పటికీ ఒక బస్తా యూరియా దొరకని పరిస్థితి ఈ సంవత్సరం వర్షాలు లేటుగా పడడం వలన ఆలస్యంగా వరి నాట్లు పడ్డాయి నాటు వేసిన 20 రోజుల లోపు యూరియా వేస్తారు యూరియా సకాలంలో వేయకపోతే రైతుకు దిగుబడి రాదు రైతులు ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతుకు ఒక పక్కన కల్తీ విత్తనాలు కల్తి పురుగు మందులు సకాలంలో ఎరువులు దొరకక నాన అవస్థలు పడుతున్న రైతులు మండలంలో అన్ని సొసైటీలో ఇదే పరిస్థితి ఉన్నది దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎమ్మెల్యే రైతులను దృష్టిలో పెట్టుకొని యూరియా ఇబ్బంది లేకుండా చూడాలని నెక్కొండ మండల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

## జి లక్ష్మిన్ ఆధ్వర్యంలో నారాయణ గురుజి జయంతి




ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:-ఆగస్టు 20నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో బుధవారం ఉదయం 10:00 ప్రాంతంలో మక్తల్ బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కార్యాలయంలో మక్తల్ పట్టణ అధ్యక్షులు జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నారాయణ గురుజి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా గౌ శ్రీ జుట్ల నరేందర్ గారు-%దీర్గా% తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశిష్ట అతిథి గా బండారి చంద్రశేఖర్ గారు -%దీర్గా% నారాయణపేట జిల్లా కార్యదర్శ మరియు బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ పాల్గొన్నారుఈ సందర్భంగా కార్యక్రమనీ ఉద్దేశించి కె వి నరసింహ మాట్లాడుతూ నారాయణ గురూజీ చేసిన సేవలను కొనియాడుతూ మందుగా నారాయణ గురూజీ చిత్ర పటానికి పూల మాల ఎస్తూ అయన చేసిన సేవలను కొనియాడారు కేరళ రాష్ట్రంలో అక్షరాస్యత పెరగడానికి ముందుగా దేవాలయాలను సైతం పాఠశాలలుగా మారచిన ఘనత నారాయణ గురూజీది అని అయన కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులందరూ నారాయణ గురుజి చిత్రపటానికి పూలమాలలు సమర్పిస్తూ కార్యక్రమాన్ని దిగ్విజయగా పూర్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలోమీడియా మిత్రులు మరియు మక్తల్ అసెంబ్లీ నాయకులు పరిషరాం మాలరెడ్డి మక్తల్ మండల అధ్యక్షులు జె భేమేష్ వెంకటేష్ ఉషాప్పతదితరులు పాల్గొన్నారు

## పలు గ్రామాల్లో పర్యటించిన. జిల్లా కలెక్టర్

కామారెడ్డి.ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి 20 ఆగస్టు 2025.ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారు మమత నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకోవాలని లబ్ధిదారుకు సూచించారు. అదేవిధంగా ఈ



గ్రామంలో 32 ఇండ్లు మంజూరు కాగా 12 ఇండ్లకు మార్కౌట్ ఇవ్వడం జరిగిందని వాటిలో మూడు ఇండ్లు బేస్మెంట్ లెవెల్, ఒక ఇల్లు రూఫ్ లెవెల్ వరకు నిర్మాణం జరిగాయని ఇప్పుడు ముహూర్తాలు బాగున్నందున మిగతా లబ్ద దారులు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం సంతాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను పరిశీలించి ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి సమస్య రాకుండా అధికారులు దగ్గరుండి పరివేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి విజయపాల్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, ఎంపీడీవో సాజిద్ అలీ, మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ పట్టా పొందిన స్వప్నను సన్మానించిన రామకోటి సంస్థ

గజ్వేల్ పట్టణానికి చెందిన సిరినేని స్వప్నకు వృక్ష శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందడం అభినందనీయమని అన్నారు బుధవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు స్వప్నకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గజ్వేల్ ప్రాంత ఆడబిడ్డకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వృక్ష శాస్త్రంలో డాక్టరేటు పట్టా రావడం ఆనందంగా వుందని, ఇది మహిళ లోకానికి, యువతకు ఆదర్శం అని కొనియాడారు. విద్యా రంగంలో మరెన్నో పరిశోధనలు చేసి భవిషత్తు యువ తరానికి ఆదర్శం అవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్వప్న తండ్రి వెంకట్ రెడ్డి సామాజిక కార్యకర్త సాధిక్ పాషా, సంతోష్ పాల్గొన్నారు.



## సూరమాంబదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన తోటకూర వజ్రేస్ యాదవ్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ నియోజకవర్గంలోని,ముడుచింతలపల్లి మున్సిపాలిటీ ముడుచింతలపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సూరమాంబ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి పైన అమ్మవారి కృప కటాక్షాలు ఉండాలని మనందరికీ అమ్మవారి దీవెనలు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వారితో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,ముడుచింతలపల్లి మున్సిపాలిటీ మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్ నగర్. ఆగస్టు 20(ప్రజా గొంతుక)ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పలు మండలాల నుంచి అత్యవసర వైద్యం కొరకు ఆర్థిక సహాయం కోరిన లబ్ధిదారుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సీఎం సహాయనిధికి సిఫారసు చేయగా, మంజూరైన లోసీలు, చెక్కులను శనివారం షాద్నగర్ ఎమ్మెల్సీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.భూత్పూర్ మండల కరివేన గ్రామానికి చెందిన ఎం. చంద్రశేఖర్ రెడ్డికి 2 లక్షలు, కద్తాల్ మండల ఎక్కువైపల్లి గ్రామానికి చెందిన జోగు శ్రావణ్కు 2 లక్షలు, దేవరగద్రకు చెందిన ఏ. పుష్పలతకు 2 లక్షల 20 వేల రూపాయల లోసీలు మంజూరయ్యాయి. అదేవిధంగా షాద్నగర్కు చెందిన జైనాబి, శ్రీనివాస కాలనీకి చెందిన కే. అశోక్, పద్మావతి కాలనీకి చెందిన వి. ధరణి దేవి, బూరుగుగడ్డ తండాకు చెందిన మూడవత మంగమ్మ, దేవునిపల్లి గ్రామానికి చెందిన జి. మంజుల, బూర్గుల గ్రామానికి చెందిన లింగారెడ్డిగూడ నరసింహులు, కిషన్నగర్కు చెందిన కావేటి మంగమ్మలకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్, కిషన్నగర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, దేవునిపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, బూరుగుగడ్డ విలేజ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, దేవునిపల్లి బీఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ యాదయ్య, నాయకులు నగరం శ్రీనివాస్ గౌడ్, జయంత్ రెడ్డి, గోవిందు, మల్లయ్య, సురేష్, మహేష్, కుమ్మరి ప్రశాంత్, మంగలి శివ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికిచేసినసేవలుచిరస్మరణీయం

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు20//స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు.స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం హత్నూర మండలందౌల్తాబాద్ పట్టణంలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి హాకీమ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.మనం కూడా ఆయన ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. స్వర్గీయ మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ పేద,బడుగు, బలహీన వర్గాల వారి కోసం ఎంతో కృషి చేశాడన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రె కృష్ణ, మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం,కోటంల వెంకటేశం,అజీజ్,నర్సింలు,సామా గౌడ్,అనిల్ రెడ్డి, అంజా గౌడ్,దుర్గం గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## నానో యూరియాతో పంటలకు మేలు...

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు. నానో యూరియాతో పంటలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని రైతులు ఎలాంటి అపోహలు లేకుండా వినియోగించాలని హాలియా ఏడిఏ ఎం సరిత అన్నారు గుర్రంపోడు లో ఆమె రైతులతో మాట్లాడి అవగాహనకల్పించారు నానో యూరియా ద్రవ రూపంలో చిన్న డబ్బాలో లభిస్తుందని,ఇందులో పంటలకు అవసరమైన నత్రజని సమృద్ధిగా ఉంటుందని తెలిపారు. సాంప్రదాయ యూరియా బస్తా రూ 266కాగా, నానో యూరియా అరలీటర్ డబ్బా రూ. 225మాత్రమే నని, ఇది ఒక ఎకరానికి సరిపోతుందని వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి ఏఈఓ జితేందర్ గౌడ్ రైతులు పాల్గొన్నారు

## పీ.డీ.ఎస్.యు రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 30,31 తేదీలకు వాయిదా.!

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిదాల రవీందర్మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆగస్టు 23,24 తేదీలలో నిర్వహిద్దామనుకున్న పీ.డీ.ఎస్.యు తెలంగాణ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను కొన్ని అనివార్య కారణాల రీత్యా ఆగస్టు 30, 31వ తేదీలకు వాయిదా వేస్తున్నట్టు పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు మరియు మంచిర్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చరణ్,శ్రీకాంత్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఆగస్టు 23,24 తేదీలలో నిర్వహిద్దామనుకున్న పీ.డీ.ఎస్.యు తెలంగాణ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను కొన్ని అనివార్య కారణాల రీత్యా ఆగస్టు 30, 31వ తేదీలకు వాయిదా వేస్తున్నట్టు విద్యార్థులు మరియు అన్ని వర్గాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. ఆగస్టు 30, 31వ తేదీలలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో యధావిధిగా పీ.డీ.ఎస్.యు రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు.

## రాణి రుద్రమదేవి వినాయక ఉత్సవ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ విద్యానగర్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు



ఘనంగా నిర్వహించేందుకు రాణి రుద్రమదేవి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ వినాయక మహిళా ఉత్సవ కమిటీకి అధ్యక్షురాలుగా పోలోజు శ్రీలత, కమిటీ సభ్యురాళ్ళుగా చొల్లేటి పద్మ, కొత్త గొల్ల అరుణ, పుట్టా రమణ, బొజ్జ రజిని, చెందక దేవి, సంగం ప్రశాంతి,వీరగంటి మేఘన, నీలివాడ ప్రభ, వినుకొండ సరిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## చేనేత ఉత్పత్తులపై జిఎస్టి మినహాయింపు కోసంనిర్మలా సీతారామన్ కి లేఖ



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్దేశం అంతటా లక్షలాది మంది చేనేత కార్మికుల తీవ్ర ఆందోళనలను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను, వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చేనేత రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు, గ్రామీణ భారతదేశానికి సాంస్కృతిక మరియు ఆర్థిక వెన్నెముక. తరతరాలుగా, ఇది కుటుంబాలను నిలబెట్టింది, వారసత్వాన్ని సంరక్షించింది మరియు మహిళలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించింది.దురదృష్టవశాత్తూ, ఈ రంగం నేడు మనుగడ కోసం పోరాడుతోంది. చేనేత కార్మికులు పెరుగుతున్న ఇన్‌పుట్ మరియు లేబర్ ఖర్చులు, తగ్గుతున్న ఆర్డర్‌లు మరియు కార్పొరేట్ ఆధారిత పవర్ లూమ్‌లు మరియు చౌకగా దిగుమతి చేసుకున్న ముద్రిత వస్త్రాల నుండి భారీ పోటీని ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్ల మధ్య, ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో జి ఎస్ టి మినహాయింపుపై సమాజం అధిక అంచనాలను కలిగి ఉంది. వారి నిరాశ వారి సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది.చేనేత సంఘం గత మూడు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా “0% జి ఎస్ టి ఉద్యమాన్ని” నిర్వహిస్తోందని, దక్షిణ భారత నేత బెల్ట్‌ల నుండి మాత్రమే కాకుండా గుజరాత్ నేత కార్మికుల నుండి కూడా భాగస్వామ్యం ఉందని పేర్కొనడం ముఖ్యం, ఇది ఈ డిమాండ్ యొక్క తీవ్రత మరియు ఆవశ్యకతను ప్రతిబింబిస్తుంది.ఇంకా, డాక్టర్ గణపతి రాజ్‌కుమార్ పి లేవనెత్తిన పార్లమెంటరీ ప్రశ్నకు సమాధానంగా, ఆర్థిక మంత్రిత్వ శాఖ స్వయంగా చేనేత, హస్తకళ ఉత్పత్తులు, బియ్యం మరియు తవుడుపై జి ఎస్ టి ని తగ్గించే అవకాశాన్ని ప్రస్తావించింది. ఈ అంగీకారం డిమాండ్ యొక్క చట్టబద్ధతను మరియు జి ఎస్ టి కౌన్సిల్ ద్వారా దిద్దుబాటు చర్యలకు ఉన్న అవకాశాన్ని హైలైట్ చేస్తుంది. మీ మిత్రపక్ష ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు చేనేత కార్మికుల సంక్షేమం మరియు ఈ రంగం పునరుజ్జీవనంపై దృష్టి సారించి రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమగ్ర సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్రాలు ఇప్పటికే ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి మరియు జాతీయ నాయకత్వం ఇప్పుడు చాలా కీలకం.ఈ సందర్భంలో, జి ఎస్ టి కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా మీ నాయకత్వం చేనేత మరియు నేత ఉత్పత్తులపై జి ఎస్ టి నుండి పూర్తి మినహాయింపును పరిగణించాలని నేను వినయంగా కోరుతున్నాను. ఈ నిర్ణయం చేతివృత్తులవారికి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది, గ్రామీణ ఉపాధిని ప్రోత్సహిస్తుంది మరియు భారతదేశ ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపును కాపాడుతుంది. ఇది కార్పొరేట్‌లు మరియు దిగుమతి చేసుకున్న వస్తువులకు వ్యతిరేకంగా చిన్న నేత కార్మికులకు న్యాయమైన పోటీని కూడా సృష్టిస్తుంది.మేడమ్, లక్షలాది నేత కుటుంబాలు, వీరిలో చాలా మంది మహిళలు మరియు బలహీన వర్గాలకు చెందినవారు, మద్దతు కోసం మీ జోక్యాన్ని ఎదురు చూస్తున్నారు. జి ఎస్ టి కౌన్సిల్ ద్వారా ప్రకటించిన చేనేత మరియు నేత ఉత్పత్తుల కోసం “నో జి ఎస్ టి “ విధానం, జీవనోపాధిని కాపాడటంలో మరియు భారతదేశ సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక చారిత్రాత్మక అడుగు అవుతుంది.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు





ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఈరోజు మల్లాపూర్ డివిజన్ లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 81వ జయంతి ఉత్సవాలకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పూల మాలలు వేసి మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పరమేశ్వర్ మాట్లాడుతూ టెలి కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ గ్రామ గ్రామాన టెలిఫోన్ వ్యవస్థ నాంది పలికినటువంటి గొప్పవ్యక్తి అలాంటి వ్యక్తిని ఈరోజు తలుచుకోవడం చాలా గొప్ప విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి ,సితారామ్ రెడ్డి ,వివిధ డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ, ఎస్ టి నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు , సేవాదళ్ %చ% మైనారిటీ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ మండపాల అనుమతి కోసం ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా



మందమరి సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ మండపం దగ్గర అనుమతుల కోసం విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ ద్వారా సేకరించిన సమాచారం కేవలం మండపం నిర్వహణ, భద్రతా ఏర్పాట్ల కొరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు శాఖకు సులువుగా ఉంటుంది. పోలీస్ శాఖ ఆన్‌లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేస్తుంది, అనుమతి పొందిన తర్వాతే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయు విధానం:అధికారి లింక్ ఓపెన్ చేసి చూడగలరు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు

## సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వలన గ్రామంలోని అనేక చోట్ల నీళ్లు నిల్వ ఉండుటవలన అనేక రకాల దోమలు ఉత్పత్తి అవుతున్నాయని ఈ దోమల వలన ప్రజలు డెంగు మలేరియా, చికెన్ గున్యా వ్యాధులకు గురవుతున్నారని దోమల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం బోనకల్ శాఖ ఆధ్వర్యంలో బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వర్ కి బాధితులతో కలిసి వినతి పత్రం అందజేశారు. బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి వెంటనే స్పందించి గ్రామంలోని చెరువు బజారులో జ్వర పీడిత ప్రజలను సందర్శించి ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకోవాలని ఈ వర్షాకాలంలో త్రాగునీరు వేడి చేసి త్రాగాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే జ్వరాల బారిన పడకుండా కాపాడుకోవచ్చని బాధితులకు సూచించారు.వినతి పత్రం అందజేసిన వారిలో గద్దె రామారావు నర్సింశెట్టి భవాని కంఠసాని భవాని కోలా రాము కంఠసాని నాగరాజు కంఠసాని నాగమణి మేడ కనకయ్య తదితరులు ఉన్నారు.



## దేశ సమైక్యత సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుస్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81జయంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక భారతదేశానికి బీజం వేసిన దార్శనిక నాయకుడి నాయకత్వంలో భారతదేశం సాంకేతిక పరిజ్ఞానంలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. టెలికాం విప్లవం ద్వారా గ్రామీణ భారతదేశాన్ని ప్రపంచంతో అనుసంధానం చేసిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని ఆయన కొనియాడారు. కంప్యూటరీకరణను ప్రోత్సహించి భారతదేశాన్ని సమాచార యుగంలోకి నడిపించారని ఆయన తెలిపారు.పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, స్థానిక స్వపరిపాలనకు ఊతమిచ్చారన్నారు.విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టి యువతకు కొత్త అవకాశాలు సృష్టించడం తో పాటుమహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి సమాజంలో సానుకూల మార్పులు తెచ్చిందని ఆయన చెప్పారు.రాజీవ్ గాంధీ దేశ సేవ కోసం చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పాటిబండ్ల సత్యంబాబు నిడమనూరు వంశీకృష్ణ పత్తేపరపు సంగయ్య, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ, ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బందారు నరసింహారావు, బోల్లెద్దు రాజేంద్ర మైలవరపు చక్రి నూర్ మొహమ్మద్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రహీం ఉట్ల రాంబాబు ఎస్ వి వి నాయుడు తన్నీరు రామకృష్ణ, మొదలగు వారు పాల్గొన్నారు.



## విద్యాశాఖ ఆధ్వర్యంలో విత్తన బాలుల విసరణ.

కామారెడ్డి ప్రతినిధి ప్రజాగొంతుక కరుణాకర్,/తాడ్వాయి.బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో తాడ్వాయి మండలం సంతాయిపేట్ భీమేశ్వరాలయ పరిసర అటవీ ప్రాంతం విత్తన బంతుల విసరణ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. భవిష్యత్తు తరాలకు శుద్ధమైన ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గ్లోబల్ వార్మింగ్ నివారించి కాలుష్య రహిత పర్యావరణాన్ని నెలకొల్పడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రతి పాఠశాలలో ఈ సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగిందని సుమారు మన జిల్లాలో లక్షకు పైగా సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగిందన్నారు. పచ్చదనం పెంచే విప్లవాత్మకమైన ఈ కార్యక్రమంలో జిల్లా ముందు వరసలో ఉన్నందుకు చాలా సంతోషంగా గర్వంగా ఉంది అని, విద్యార్థులను ప్రోత్సహించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులను, జిల్లా సైన్సు అధికారిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించడం జరిగింది.విద్యార్థులలో పర్యావరణం పట్ల అవగాహన కలిగి సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందని తద్వారా బావి పౌరుల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం21 ఆగస్టు2025

# గోదావరి నది తీరానికి ఎవరు వెళ్లకూడదు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా ఆగస్టు 20, బుధవారంగత వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు, గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలోకి ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. పట్టణంలోని గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మండల తహసిల్దార్ రఫతుల్లా, సి. ఐ. ప్రమోద్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవలకు నిమిత్తం 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మండల తహసిల్దార్, సి.ఐ., ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్ లతో కలిసి మాత శిశు ఆసుపత్రిలో వార్డులు, మందుల నిల్వలు, ఐసియు, పిల్లల వార్డు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి లోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించి అశుభ్రంగా చేసే వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, పాత మంచిర్యాలలో నిర్మితమవుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు.



డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

కామారెడ్డి.ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్

# స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుక.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 20 ఆగస్టు 2025.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి.పూలమాల వేసి నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.



# గచ్చిబౌలిలో కోటక్ ఇంటర్నేషనల్ సిరీస్ -2025 ప్రారంభం

ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:-ఆగస్టు 20 ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిఈ రోజు గచ్చిబౌలిలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటక్ ఇంటర్నేషనల్ సిరీస్ - 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరై సిరీస్‌కు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి గారు, స్పోర్ట్స్ అడ్వైజర్ శ్రీ జితేందర్ రెడ్డి గారు, క్రీడాకారులు, నిర్వాహకులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# శానిటరీ ప్యాడ్స్ పంపిణీ..

వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 20 ఆగస్టు 2025.చెన్నారావుపేట మండలం మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ఆధ్వర్యంలో, శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు .మండల కేంద్రంలో లోని కస్తూరిబా పాఠశాల సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నారీ మహిళ ఆరోగ్య సంకల్పం కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బండి పద్మ , మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని, మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పద్మ బాయి,కోతి మమత జ్యోతి ,సునీత ,శిరీష,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయరాలు తదితరులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత ప్రాంతాలలో సబ్ కలెక్టర్ పర్యటన

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం లోని వరద ముంపు ప్రభావిత ప్రాంతమైన సున్నం బట్టి గ్రామాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ్ బుధవారం సందర్శించారు. గోదావరి వరద ఉధృతి పెరగడంతో సున్నంబట్టి గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో గ్రామస్తులకు గ్రామంలో నుంచి బయటకు రావడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏమైనా ఉన్నాయా, అందుబాటులో ఉన్న పునరావాస కేంద్రాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గోదావరి వరద పెరుగుదల పై ప్రజలకు సమాచారం ఇస్తూ, ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేస్తూ అధికంగా వరద వస్తే గ్రామ పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ అశోక్, తహసిల్దార్ ఎం. అశోక్ కుమార్, ఇరిగేషన్ ఏఈ రాజ్ సుహాస్, గిర్దావర్లు లు కల్లూరి వెంకటేశ్వరరావు, నరసింహారావు, నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పునర్వసు నక్షత్రం సర్వ శ్రేష్ఠం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం ఆగస్టు 20, శేర్లింగంపల్లి నియోజకవర్గం బిహెచ్ఎల్ లో ఎం ఐ జి ఫేస్ వన్ లోని రామాలయంలో ఈరోజు ఆగస్టు 20 పునర్వసు నక్షత్రం శ్రీ రాములవారి నక్షత్రం కావున ఈరోజు రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు,ప్రతి నెల పునర్వసు నక్షత్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహిస్తామని ఆలయ కమిటీ వారు , ఆలయ ప్రాంగణంలో అభయ ఆంజనేయ స్వామి యొక్క 36 అడుగుల విగ్రహము ప్రతిష్టిస్తామని ఆలయ కమిటీ వారు తెలిపారు,ఈ యొక్క విగ్రహ ప్రతిష్ట లో పాల్గొనవలసిన వారు కమిటీనిసంప్రదించవలసిందిగా ఆలయ కమిటీ ప్రెసిడెంట్ భీమ్ రెడ్డి, భాస్కరాచార్యులు, టివి రావు,సత్యనారాయణ, శ్రీకాంత్, శ్రీనివాస్, నారాయణ, ధనుంజయ బాబు, జనార్దన్ రెడ్డి, కే శ్రీనివాస్, ప్రభాకర్,లక్ష్మీరెడ్డి, మీనాక్షి, జ్యోతి,మాలతి, శ్రీజ, సుజా,కమిటీ సభ్యులు తెలిపారు.

# వలిగొండలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




వలిగొండ ఆగస్టు 20 గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి సీనియర్ నాయకులు కంకల కిష్టయ్య పబ్బు ఉపేందర్ బోస్. బడుగు సత్యనారాయణ.కొండూరు భాస్కర్ కాసుల వెంకన్న బత్తిని నగేష్ చిలుకూరి సత్తిరెడ్డి బత్తిని లింగయ్య సహదేవ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# యంగ్ డైనమిక్ యువ నేత దొంతి అవియుక్త్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 20 ఆగస్టు 2025. ప్రియతమ నాయకుడు నర్సంపేట శాసనసభ్యులు పెద్దలు గౌరవ శ్రీ దొంతి మాధవరెడ్డి తనయుడు ,యంగ్ డైనమిక్ యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి గారు ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్తున్న సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# భూభారతి చట్టం ప్రకారం రైతులు అందరికీ పట్టాదారు పాస్ పుస్తకములు జారీ చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూ భారతి చట్టం అమల్లో భాగంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని చెప్పి ఎంత పొలం ఉన్న వారికి ఆగస్టు 15వ తారీకు కల్లా భూ సమస్యలు పరిష్కారం చేసి భూమి కలిగిన ప్రతి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకం ఇస్తామని హామీ దళిత బంధు 10 లక్షల గత ప్రభుత్వ ఇస్తే ఈ ప్రభుత్వం అభయ హస్తం 12 లక్షల రూపాయలు అన్నారు ఒక్క రూపాయి కూడా దళితులకు అందడం రైతులకు యూరియా అందక చాలా బాధపడుతున్నారు రైతులకు సకాలంలో మందు కట్టలు అందిస్తామన్నారు ఈ సీజన్ లోని యూరియా దొరకక రైతులు చాలా అవస్థలు పడుతున్నారు ఇవన్నీ హామీలను సక్రంగా నెరవేర్చాలని వైఎస్ఆర్పిపి బోనకల్ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు తీవ్రంగా ఖండిస్తున్నారు.



# సిరివాడ బిక్షంను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండల కేంద్రంలో వట్టిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడుసిరిసవాడ బిక్షంఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. వారి ఇంటి వద్దకు మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు .వీరి వెంట పొనుగోటి దేశ్ముఖ్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బూరుగు నాగరాజు ,మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు. జగన్ ,రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ , రావుల వెంకటేష్ గౌడ్,మర్రిగూడ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలుయాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# సీసీ రోడ్డు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని ఒక్షిత్ హిల్స్ వ్యూ కాలనీ రోడ్ లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నెల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించి విజ్ఞప్తి చేయగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు కొరకు రూ.55 లక్షల రూపాయలు మంజూరు చేయించి బుధవారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, అమీర్, అఫ్జల్, నరేష్, సోమిరెడ్డి, నాయుడు, విజయ్, కుమార్, అరుణ, సురేందర్ భారీ సంఖ్యలో కాలిని వాసులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్ సౌకర్యం కోసం

## సంతకాల సేకరణ -సీపీఎం పార్టీ

బాలానగర్ ఆగస్టు 20 ( ప్రజా గొంతుక ) కూకట్పల్లి నియోజకవర్గం లోని 120డివిజన్ లోని దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని దిల్ కుష్ నగర్ ఎస్ వి మోడల్ స్కూల్ దగ్గర సీపీఎం పార్టీ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ...1999 నుండి జీడిమెట్ల బస్



డిపో నుండి చింతల్,పాపిరెడ్డి నగర్, బాల్ రెడ్డి నగర్, పద్మ నగర్ నుండి దిల్ కుష్ నగర్ కి ఆర్టీసి బస్ వచ్చేది. గత రెండు సం. ల క్రితం రోడ్ ల మరమ్మతుల పనుల కారణం గా బస్ నిలిపేశారు. సిసి రోడ్ ల పనులు పూర్తి అయి 1సం. అయినా కానీ ఇప్పటి వరకు బస్ లు రావడం లేదు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల డిపో మేనేజర్,కు రాష్ట్ర ప్రభుత్వానికి సంతకాల సేకరణ రూపంలో నిరసన వ్యక్తం చేసిన సీపీఐ పార్టీ సభ్యులు.ఆర్టిసి బస్సు దిల్ కుష్ నగర్ కు వచ్చేవరకు ఎర్రజెండా సిపిఐ ఎం ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ.విజయ స్థానిక ప్రజలు సువర్ణ,భాగ్య, మాధవి లత, మాబ్జాన్, రమాదేవి,షమీం,అజ్గరీ, మున్వర్,పాషా, ఫయాజ్,ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# లింగంధన పల్లెమైసమ్మ గుడికి విద్యుత్ వెలుగులు

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న సహకారం గ్రామ కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తికి వెంటనే స్పందన షాద్‌నగర్, ఆగస్టు 21 (ప్రజా గొంతుక)వందల ఏళ్ల చరిత్ర కలిగిన లింగంధన గ్రామ పల్లెమైసమ్మ గుడి ఇక చీకట్లో కాదు, వెలుగుల్లో బోనాలు జరగనున్నాయి. ఎన్నో ఏళ్లుగా విద్యుత్ దీపాలు లేక బోనాలు కటిక



చీకట్లోనే జరగగా, గ్రామ కాంగ్రెస్ నాయకులు సమస్యను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన శంకరన్న ఆదేశాలపై శాశ్వతంగా ఫోల్స్ కేబుల్‌తో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.గ్రామస్థుల కృతజ్ఞతలు,వెంటనే స్పందించి సమస్య పరిష్కరించినందుకు లింగంధన గ్రామ ప్రజలు ఎమ్మెల్యే శంకరర్ కు ధన్యవాదాలు తెలిపారు. పల్లెమైసమ్మ గుడి విద్యుత్ దీపాల కోసం బండెల రాజేందర్ రెడ్డి, దేవులపల్లి నరేందర్ రెడ్డి సంయుక్తంగా 4,000 రూపాయలు,విలువైన విద్యుత్ బల్బులను అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిళ్ల ప్రతాప్, సీనియర్ నాయకులు పురుషోత్తం, గొడుగు పెద్ద రాములు, గొడుగు గుమ్మడయ్య, బాలరాం, యువ నాయకులు వినయ్, ప్రశాంత్, సత్యం, శేఖర్, శ్రీకాంత్, రామకృష్ణతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా కాట్రేపల్లి గంగిరేణిగూడెం రోడ్డు, స్పందించని అధికారులు

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఆగస్ట్ 20 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాట్రపల్లి నుండి గంగిరేణి గూడెం,గోరుకొత్తపల్లి వరకు వెళ్లేటువంటి రోడ్డు గుంతల మయమై ప్రమాదాల బారిన పడటం ఖాయంగా కనిపిస్తుందని అధికారులు కనీసం పట్టించుకోకుండా కనీస మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యం



వహిస్తున్నారని మాజీ ఎంపీటీసీ షేక్ అనిఫాగౌస్ అన్నారు ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆధ్వర్యంలో కోటి 16 లక్షలతో కాట్రపల్లి నుండి గోరుకొత్తపల్లి వరకు బి టీ రోడ్డు వేయడం జరిగిందని ఆ తర్వాత ఈ దారిని పట్టించుకున్న నాథుడు లేదని రోడ్డు మొత్తం కాలిబాటలో నడవలేని పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కనీస రోడ్ల మరమ్మతులు కూడా చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడి మట్టి కూడా పోయడం లేదని ఎక్కడి గుంతలు అక్కడే ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా గ్రామ అభివృద్ధి జరగకుండా వెనుకడుగు వేస్తుందని ఎన్నికల నిర్వహిస్తే కనీసం సర్పంచ్ కాదు వార్డ్ మెంబర్ కూడా గెలవలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారు ఇకనైనా నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవ తీసుకొని కాట్రపల్లి గంగిరెడ్డి గూడెం రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరారు సందర్భంగా వారితోపాటు గ్రామ ప్రజలు పెద్ద రమేష్ బాబు సాంబయ్య, చిన్న రాజయ్య ,బాబు చిన్నన్న ,బాబు తిరుపతి, బాబు శీను, బైకని సాంబయ్య ఆరే తిరుపతి ,పోతురాజు ఐలయ్య, నూనేటి రమేష్, ఎల్లవుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తూత నాగమణి చిత్రపటానికి నివాళు లర్పించిన బిఆర్ఎస్ నాయకులు

5 లక్షల చెక్కును కుటుంబానికి అందజేత ప్రజా గొంతుక ఆగస్టు 20 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి దమ్మపేట:తెలంగాణ ఉద్యమ కారిణి తూత నాగమణి.దశదిన కర్మలో ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు,అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,ఉప్పల వెంకటరమణ,దిండిగల్ రాజేందర్ తదితర నేతలతో కలిసి పాల్గొని తూత నాగమణి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబానికి అందజేయమని పంపిన 5 లక్షల రూపాయల చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు.నాయకులు మాట్లాడుతూ.తెలంగాణ ఉద్యమంలో నాగమణి చేసిన కృషి మరువలేనిదనీ,అక్కచెల్లెమ్మలందరికీ ఆమె ఆదర్శమని,తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని,వారి చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు.ఆశయమనేదు గొప్పదని..ఆ ఆశయం కోసం కోట్లాడినవారు గొప్పవాళ్ళని,ఆ గొప్పవాళ్ళల్లో మన తూత నాగమణి ఉన్నారనీ చరిత్రలో నిలిచిపోతారనీ అన్నారు.ప్రతి ఉద్యమంలో ముందుండేవారనీ,పోరాటాలే తెలంగాణను



తెచ్చాయని.ఇలాంటి ఉద్యమ నాయకురాల వల్ల మన కల నెరవేరిందనీ అన్నారు.తూత నాగమణి లేకపోవడం పార్టీకి చాలా పెద్ద లోటు అని,కానీ ఆమె చేసిన సేవలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయనీ.బిఆర్ఎస్ పార్టీ తరఫున కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొమ్మెర రామ్మూర్తి,పగడాల నరేందర్,రావు జోగేశ్వర రావు,దొడ్డ రమేష్, యుఎస్ ప్రకాష్ రావు,కాపు సీతామహా లక్ష్మీ,సింధు,రాజు గౌడ్,సున్నం నాగమణి,దారా యుగంధర్,అంకత ఉమా మహేశ్వరరావు,డా భూక్యా ప్రసాద్,మోహన్ రెడ్డి,రావుల శ్రీను,జలగం వాసు,గాజుబోయిన ఏసుబాబు,బుడే,పాకనాటి శ్రీను,నారం శేఖర్,మండవ సత్య,గుమ్మడపు విష్ణు,వల్లేపు నాగేశ్వరరావు,కుకలకుంట కిషోర్,భారత రాంబాబు,అనుదీప్,వేంపాటి భారత్,అబ్దుల్ జిన్నా,కునుసోతు చిట్టిబాబు,యాట్ల వెంకమ్మ,నల్లపు నాగేంద్ర రావు,శ్రీను మరియు రాజు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సత్యపాల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఆగస్ట్ 20 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిజెపి మండల నాయకులు కన్నెబోయిన రమేష్ తండ్రి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి మరియు భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడునుతుల నిశిధర్ రెడ్డి రమేష్ ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా వారితోపాటు బిజెపి నాయకులు చదువు రామచంద్రారెడ్డి శాయంపేట మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవికిరణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా హాలియాలో మున్సిపాలిటీలో మెగా హెల్త్ క్యాంప్

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :ఆగస్టు:20100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా హాలియాలో మున్సిపాలిటీలో మెగా హెల్త్ క్యాంప్ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత గురించి పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ ,మెడికల్ స్టాఫ్ పాల్గొని పారిశుద్ధ్య కార్మికులు,మెప్మా రిసోర్స్ పర్సన్లు, స్టాఫ్ కు వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామ దుర్గా రెడ్డి , టీఎంసీ పద్మ ,మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రవికుమార్,మున్సిపల్ సిబ్బంది,మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# వ్యాపార రంగంలో నాణ్యతతోనే అభివృద్ధి

మొగలిగిద్దలో మహాలక్ష్మి ఎలక్ట్రికల్స్ ప్రారంభం షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 21(ప్రజా గొంతుక) వ్యాపార రంగంలో రాణించాలంటే నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం మొగలిగిద్ద గ్రామానికి చెందిన శివకుమార్ ఏర్పాటు చేసిన మహాలక్ష్మి ఎలక్ట్రికల్ షాప్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన అంజయ్య




యాదవ్,వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు, నిరంతర సేవ అందించగలిగితేనే వ్యాపారంలో విజయం సాధ్యమని తెలిపారు. పోటీ ప్రపంచంలో నిలబడాలంటే మార్కెట్ డిమాండ్‌ను అంచనా వేస్తూ, వినియోగదారుల అవసరాలకు తగ్గ ఉత్పత్తులను అందించడం అవసరమని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం పట్టణాలకు సమానంగా ఆధునిక షాపులు స్థాపించడం అభినందనీయమని పేర్కొన్నారు.షాప్ నిర్వాహకుడు శివకుమార్‌ను అభినందించిన ఆయన, స్వయం ఉపాధితో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, నేతలు నటరాజ్, బుగ్గకృష్ణ, బాలరాజు, మహేష్, రాము, శివతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం21 ఆగస్టు2025

## నాగారం గ్రామంలో హెల్త్ క్యాంపు



వలిగొండ ఆగస్టు 20 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఇటీవల డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నారన్న సమాచారంతో వెంటనే మండల అధికారులు వైద్యులు గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న వారి ఇంటి పరిసరాలను పరిశీలించారు డెంగ్యూ జ్వరము రాకుండా అధికారులు పరిసరాలను పరిశీలించి గ్రామస్తులకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పండుగలు భక్తిని చాటాలి.
## కానీ విషాదాలు కావద్దు.



పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వినాయక చవితి ఊరేగింపులు, శోభాయాత్రలు తగిన జాగ్రత్తలతో నిర్వహించుకోవాలి. వినాయక విగ్రహాలు వీలైనంత చిన్నవిగా ఉండాలన్నారు. పరిమితికి మించి పెద్ద విగ్రహాలు తెచ్చేటప్పుడు, నిమజ్జన సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. మండపాల డెకరేషన్, సౌండ్ బాక్స్ ల ఏర్పాట్లలో విద్యుత్ తో జాగ్రత్తగా ఉండాలి. మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా ఆన్ లైన్ లో అనుమతి తీసుకోవాలి. నిమజ్జనం సమయంలో మత్తు పదార్థాలు సేవించవద్దని, చెరువులు, కుంటల్లో లోతుకు వెళ్లొద్దని పాపన్నపేట ఎస్సై ఎస్.శ్రీనివాస్ గౌడ్ గారు పేర్కొన్నారు.

## వెంకట్ నర్సయ్య శర్మ మృతి పట్ల సంతాపంతెలిపిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాటేపల్లి రాధాకృష్ణ పంతులు సోదరుడు వెంకట నరసయ్య శర్మ అనారోగ్యంతో మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

### వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని
## ప్రజలు జాగ్రత్తలు పాటించాలి





మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 20 )జిల్లాలో భారీ వరద ప్రవాహ ఉధృతి వలన నష్టం వాటిల్లిన వాటిపై తాత్కాలిక మరమ్మత్తులు దిశగా జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం కలెక్టర్ అల్లాదుర్గ్ మండలంలో పర్యటించి మండల కేంద్రం లోని బట్టి కుంట తెగిపోయిన కట్టను పరిశీలించి అనంతరం చిల్వర్ గ్రామంలోని చెరువు కట్టను ఎమ్మార్వో ఇరిగేషన్ అధికారులతో పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసాయనిప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరిగింది అన్నారు. వర్షాలు వరద నీటితో లోతట్టు నీరు చేరిందని. అల్లాదుర్గ్ మండలంలో వర్షపాత నమోదు వివరాలు, వరద ప్రవాహ ఉధృతికి కోతకు గురైన రోడ్లు, చిలువూర్ చెరువు కట్టకు సంబంధించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇంకా ఆరంజ్ అలర్ట్ లో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ తెలిపారు. చెరువులు నిండి అలుగు పారి ఇండ్లల్లో ప్రవేశించే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామన్నారు. రోడ్లు కోతకు గురైన దగ్గర,ఇసుక బస్తాలు సిద్ధం చేసుకుని అవసరమైన దగ్గర ఉపయోగించుకొని పునరుద్ధరించాలని ఆదేశించారు.లో లైన్ కాజ్ వేలుపూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దేశ సమైక్యత సమగ్రత కోసం కృషిచేసిన
## మహానీయుడు రాజీవ్ గాంధీ



మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:)మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ.... స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించడం జరిగింది అయన చేసిన సేవలు గుర్తు చేసుకోవడం జరిగింది రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని మండల నాయకులు గుర్తు చేసుకున్నారు.



## సొంత వ్యాపారమే
## ఆర్థికాభివృద్ధికి నిజమైన దిక్సూచి

వ్యాపార ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడితేనే విజయం సాధ్యం %-% ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మహాలక్ష్మి ఎలక్ట్రికల్, సానిటరీ అండ్ ఇంజనీరింగ్ షాప్ ప్రారంభోత్సవంషాద్ నగర్. ఆగస్టు 21 (మన సాక్షి గొంతుక):ఫరూక్‌నగర్ లోని పేదరికం నుండి బయటపడాలంటే సొంత వ్యాపారమే సరైన దారి. ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి వ్యాపారాన్ని మొదలెడితేనే ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుంది" అని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి అన్నారు.మొగిలిగిద్ద గ్రామంలో శివ నూతనంగా నెలకొల్పిన మహాలక్ష్మి ఎలక్ట్రికల్, సానిటరీ అండ్ ఇంజనీరింగ్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... "వ్యాపారంలో ఎత్తుపల్లాలు సహజం. వాటిని ధైర్యంగా ఎదుర్కొని నిలబడితేనే వ్యాపారం విజయవంతం అవుతుంది. పట్టణాల్లో లాగే గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక వ్యాపార కేంద్రాలు అభివృద్ధి చెందాలి. సొంత వ్యాపారం చేస్తే కుటుంబానికే కాకుండా సమాజానికీ ఉపాధి అవకాశాలు కలుస్తాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బాల్ రాజు, గుట్ట రాజు, కందివనం శివ, అన్వారీ రాజు, బుగ్గ కృష్ణ, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ....యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తు అని సాంకేతిక, విద్య, వైద్య రంగాలలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు.అణగారిన బతుకుల్లో నింపి, ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన ఆధునిక భారత నిర్మాత రాజీవ్ గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నా చివరి శ్వాస జనం కోసమే దశరథ్ నాయక్



ప్రజాసేవే జీవన లక్ష్యం%ా% కడ్తాల్‌లో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు భారీ ర్యాలీ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల%ా% అభిమానుల హర్షధ్వానాలు మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు అందుకున్న దశరథ్ నాయక్ కడ్తాల్, ఆగస్టు 21 (ప్రజా గొంతుక): "కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నా శ్వాస ప్రజలకోసమే. అధికారం ఉన్నా లేకపోయినా 24 గంటలు ప్రజా సేవే నా ధ్యేయం" అని మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అభిమానులు, కార్యకర్తలు భారీ ర్యాలీతో ఆయనను ఊరేగించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కేక్ కట్ చేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. బాణసంచా పేల్చి ఉత్సవ వాతావరణం సృష్టించారు."మా మండలంలో ఒకే ఒక్క భరోసా దశరథ్ నాయక్ గారు. ఆయన ఎప్పుడూ మా సమస్యలకు అండగా నిలుస్తారు. అధికారంలో లేకున్నా మమ్మల్ని వదిలిపెట్టరు" అని అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.జన్మదిన సందర్భంగా దశరథ్ నాయక్, మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్‌ను కలసి శు భాకాంక్షలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, మాజీ వైస్ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, లంబాడి సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్
## నిరుపేదలకు భరోసా లాంటిది

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు20// సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిదని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు.ఆవుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన ఆందోలు రాజేష్ కి 60,000 వేలరూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి తండ్రి ఆందోలు ఆశయ్య కు కాసాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటంల వెంకటేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆందోలు ఆశయ్య కటిక దేవేందర్,గడ్డమీది నారాయణ, ఆందోలు కళ్యాణ్,పూసల రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఏర్పడింది

## విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



సోషల్ మీడియా వేదికగా ఇతర పార్టీలు కొంతమంది వ్యక్తులు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం పై విషప్రచారం చేస్తుందిఇకనైనా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యపు వైఖరి వీడి యూరియా దిగుమతులు చేయాలియూరియా కొరత తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందినెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షుడు నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ఖానాపూర్ మండల కేంద్రంలో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మరియు ఖానాపూర్ మండల అధ్యక్షులు నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు గార్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత సంవత్సరం 01-042024 నుండి 20-08-2024వానకాలం లో 25555 బస్తాల యూరియా అందించగా ఈ సంవత్సరం 01-04-2025-నుండి 20 -08-2025 వానకాలం వరకు సీజన్లోఈరోజు వరకు 28416 బస్తాలు అందించగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు రైతులను ఉసి గొడుతూ నేషనల్ హైవే 365 జాతీయ రహదారి మంగళవారిపేట మెయిన్ రోడ్డు పై బేటాయించి అధికారుల కళ్ళ మొక్కించి %దీ=ా% బిజెపి పార్టీలు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది యూరియా కొరత ఏర్పడిందని సోషల్ మీడియా వేదికగా అబద్ధపు ప్రచారం చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. వీరు చేస్తున్నటువంటి అబద్ధ ప్రచారాన్ని తెలంగాణ రైతాంగానికి తెలియజేయడానికి మేము ఎప్పుడూ సంసిద్ధంగానే ఉంటామని తెలిపారు. ఖానాపూర్ మండల ప్రాంత రైతులంతా చాలా చైతన్యవంతులని వారికి అన్ని విషయాలపై అవగాహన ఉంటుంది కాబట్టి మీరు చేస్తున్న విష ప్రచారాన్ని రైతులు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. అంతే కాదు దేశంలోని 29 రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వమే యూరియా సరఫరా చేయాలని అలా కాకుండా కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాలకే సరిపడ యూరియాను సరఫరా చేసి మన తెలంగాణ రాష్ట్రానికి యూరియా పంపిణీ చేయడంలో జాప్యం చేస్తూ రైతాంగానికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని వారు మండిపడ్డారు. గత రెండు నెలలు నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి మన రాష్ట్రానికి రావాల్సినటువంటి 5 లక్షల టన్నుల ఎరువులను సరఫరా చేయాలనీ పలుమార్లు విన్నవించిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిన్న కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నటువంటి తరుణంలో ఎంపీలందరూ కూడా యూరియా కొరత నియంత్రించాలని పార్లమెంట్ ముందు తమ నిరసనను వ్యక్తపరిచి మరో మారు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి తెలంగాణకు రావలసిన ఎరువులను తక్షణమే సరఫరా చేయాలని కోరడం జరిగిందన్నారు. అతి త్వరలోనే తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించబడిన 5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కొట్లాడి సాధించుకోస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంపై నిర్లక్ష్యపు వైఖరి వదిలి తక్షణమే యూరియా కొరతను నివారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోయువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రజాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ విరమనేని సాగర్ రావు మండల ప్రధాన కార్యదర్శి %ంఎ% లాల్ సాహెబ్, మండల ఉపాధ్యక్షుడు ఇరుకు ప్రభాకర్ రావు,కార్యదర్శి కోరే రాములు ఇసం నర్సయ్య,మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ %ంఎ% ముస్తఫా, మాజీ మండల అధ్యక్షుడు వేముల పల్లి వెంకట ప్రసాద్ గ్రామ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి,మంగళవారిపేట నవీన్, కొత్తూరు సంపత్ కుమార్, ధర్మారావుపేట రాజు, రంగాపూర్ కుమార్ అనుబంధ సంఘాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## హాలియా పెదకాపు కుందూరు వెంకటరెడ్డిఆధ్వర్యంలోఊర బోనాలు



(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:20 హాలియా పెదకాపు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం ఊర బోనాలు ఈ కార్యక్రమంలో కుందూరు రాజేందర్ రెడ్డి, కున్ రెడ్డికృష్ణారెడ్డి, సభావత్ పాండు నాయక్, ముజ్జ శివరామయ్య, చిందే లక్ష్మణ్, పాంపాటి శ్రీనివాసు, చెరుపల్లి ముత్యాలు, నకిరేకంటి సైదులు, వెంకట్ రెడ్డి, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, నామని సుధాకర్ దండరామిరెడ్డి, కుందూరు రాజిరెడ్డి, వివిధ కుల సంఘ నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంపై దాడి.. ప్రజాస్వామ్యానికి ముప్పే..!



ఢిల్లీ ఘటనపై యువనేత వంశీ ఆవేదన నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి షాద్‌నగర్, ఆగస్టు 21(ప్రజా గొంతుక) ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్యానికి మచ్చ అని బీజేపీ తెలంగాణ యువ నాయకుడు వంశీ తీవ్రంగా ఖండించారు.విభేదాలు చర్చలతో పరిష్కరించుకోవాలి గాని, ప్రజా ప్రతినిధులపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విఘాతం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.దాడి వెనుక అసలు కారణాలను వెలికితీయాలని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వంశీ డిమాండ్ చేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించి న తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు..... రుద్రాక్షీ నరసింహ

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:20నల్లగొండలోని ఎలిమినేటి మాధవరెడ్డి పోలీస్ ఆడిటోరియంలోఆదిమల్ల వెంకటరాజు అండ్ వెంకట ప్రమోద కుమారుడు ఏవి ఆనందరాజు రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు

## గణేశ్ ఉత్సవాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్లో వివరాలు నమోదు చేయాలి: సీఐ డి సతీష్ రెడ్డి...



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:20 నల్గొండ జిల్లా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హాలియా సర్కిల్ పరిధిలోని గణేష్ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పట్టణ సీఐ డి సతీష్ రెడ్డి కోరారు.మండపంలో గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ముందు ముందస్తుగా సమాచారం తీసుకుంటే పర్యవేక్షణ చేయడం చాలా సులభతరం అవుతున్నందున ప్రతి మండపాల నిర్వాహకులు పోర్టల్లో తమ వివరాలు నమోదు చేయాలి అన్నారు. గణేష్ ఉత్స వాల సందర్భంగా ఏలాంటి డీజేలకు అనుమతులు లేనందున నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఏలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని, ఏలాంటి సందేహాలు వచ్చిన వెంటనే పోలీస్ శాఖను సంప్రదించాలన్నారు. గణేష్ ఉత్స వాలను ప్రశాంత వాతవరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు.

## దొంతి అవియుక్త్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి తనయుడు యంగ్ డైనమిక్ యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్తున్న సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతి



మహమ్మదాబాద్ ఆగస్టు 20 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి అయిన తరువాత ప్రభుత్వం ఆధునీ కరణ, ఉదారీకరణలపై దృష్టి సారించి కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు, ఈ కార్యక్రమంలో, మాజీ యంపిపి శాంతి రంగ్య నాయక్, ఆర్యవైశ్య నాయకుడు అనంతయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు ముకుందం, మాజీ కో ఆప్షన్ రహీం, మాజీ యంపిటిసి అక్బర్, పంతులు చెన్నాయ్య, మండల కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ టి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, నర్సింలు, భాష, శివకుమార్, రాజశేఖర్, బాలరాజు గౌడ్, సత్యం, సురేష్, గౌస్, శ్రీను, పాల్గొన్నారు

## ఘనంగా సీతారామచంద్ర స్వామి వారిమాస కళ్యాణం



అన్న ప్రసాద వితరణ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు20) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో బుధవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు,మందిర కార్యదర్శి నకిరికంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమా సుమన్, వీరవెల్లి రామ్మూర్తి, సోమా ధనుంజయ్, శీలా శంకర్, వనమా విద్యాసాగర్, గుండా శ్రీనివాస్, కొత్తా వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాగిళ్ళాపుర్ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:20:: మద్దూరు న్యూస్::ప్రతి ఏటా శ్రావణ మాసంలో జరిగే బోనాల పండుగ సందర్భంగా, బుధవారం నాడు, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామంలో, గ్రామ ప్రజలు కాళీమాత అమ్మవారికి మరియు పెద్దమ్మ తల్లి, బీరప్ప బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజలు సంవత్సరానికి ఒకసారి భోనం చేస్తామనే ఆలోచనతో, పుట్టింటి ఆడపడుచులను, దగ్గర దూరపు సంబంధిత బంధువులని ఆత్మీయంగా పిలుచుకొని మా ఊరి బోనాల ఊరేగింపును చూసి తరించాలని, బోనాలతో ఊరేగింపుగా బయలుదేరగ, సరిగ్గా అదే సమయానికి అత్యధికంగా వర్షం మొదలవడంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, భక్తి భావం మరవకుండా, ఎత్తిన బోనం దించకుండా, అమ్మలు అక్కలు ఆడపడుచులు బోనాలతో దప్పు చప్పులతో ఆటపాటలతో ధూప దీప నైవేద్యాలతో గ్రామంలో అమ్మవార్ల ఆలయాలు చుట్టూ తిరిగి, బోనాలు మీకు సమర్పిస్తాం భోగభాగ్యాలు మాకు ఇవ్వు తల్లి అంటూ నైవేద్యాన్ని అర్పించి, వారి మొక్కులను అమ్మవార్లకు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువతీ యువకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారి కుటుంబ బంధువులు, తోబుట్టువులు, అక్కచెల్లెళ్లు, ఆడపడుచులు, పాల్గొని గ్రామంలో ఇట్టి బోనాల పండుగ వేడుకను విజయవంతంగా పూర్తి చేశారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం21 ఆగస్టు2025



# మహేశ్వరంలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహణ

ముఖ్య అతిథిగా ఎంపీడీఓ శైలజా రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలో..కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో బుధవారం "ఉల్లాస్" ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కోర్సు సమన్వయకర్త మరియు మండల విద్యాధికారి శ్రీ కస్నా నాయక్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా ఎంపీడీఓ శైలజా రెడ్డి , మండల సహాయక ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపిఎం) సంతోష్, హాజరయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయులు, వివో ఏ లు పాల్గొన్నారు.వయోజన విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ అక్షరాస్యత సమాజ అభివృద్ధికి పునాది అని, వయోజన విద్య ద్వారా ఆర్థిక%-%సామాజిక స్థితిగతులు మెరుగుపడతాయని వివరించారు. "ఉల్లాస్" కార్యక్రమం పెద్దల్లో విద్యపై ఆసక్తి పెంచి, వారిని సజాగ్రత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.ఎంపీడీఓ శైలజా రెడ్డి మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్యను ప్రోత్సహించడం ద్వారా సాక్షర సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే, అక్షరాస్యత ప్రతి కుటుంబం అభివృద్ధికి దారి చూపే కాంతి అని అన్నారు.కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ వివెల్ ఆనంద్ కుమార్, మరియు పి మహేష్, శిక్షణా సదస్సును నిర్వహించారు. చివరగా పాల్గొన్న ఉపాధ్యాయులు, సిబ్బంది తమ అనుభవాలను పంచుకోగా,విద్యా శాఖ అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# వాగుపై బ్రిడ్జి నిర్మించాలి..సీపీఎం

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు20 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు నుండి బంకాపురం,వెనిగండ్ల వెళ్లే రోడ్ లో ఉన్న వాగుపై బ్రిడ్జిని నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడి, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నిడమనూరు లో పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అనంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో సర్వేలు, గ్రామాల పర్యటనలు చేపడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని, గతంలో ఎన్నికల ముందు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని. గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన లేక, ప్రత్యేక అధికారుల పాలనలో పాలన గాడిదప్పిందని, ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే లేడని ఆయన అన్నారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల సర్వేను నిర్వహించారు. వర్షాలు వచ్చినప్పుడు నిడమనూరు లోని బంకాపురం రోడ్ లో బ్రిడ్జి కొట్టుకపోవడం తర్వాత తాత్కాలికంగా మరమ్మతులు చేయడం జరుగుతుందని, శాశ్వతంగా బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన కోరారు. గతంలో వరదలు వచ్చినప్పుడు, బ్రిడ్జి వద్ద అనేక ప్రమాదాలు జరిగాయని, వరదల్లో చిక్కుకొని మరణించిన సందర్భాలు ఉన్నాయని ఆయన అన్నారు. నిడమనూరులో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, మురికి కలవలు పొర్లి విధుల గుండా పార్తున్నాయని, ప్రభుత్వ దావకాన వద్ద ప్రధాన గేటు ముందు వర్షపు నీరు నిలిచి మురికి కుపంగా మారిందని అన్నారు. సిపిఎం బృందం ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులను పరిశీలించి, డాక్టర్లను సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఆసుపత్రిలో సరిపడా బెడ్లు లేవని, రెగ్యులర్ ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని, సిహెచ్ఓ రమేష్ రెగ్యులర్ గా విధులకు హాజరు కావటం లేదని హైదరాబాద్ నుండి వారంలో ఒక్కరోజు, రెండు రోజులు మాత్రమే విధులకు వస్తున్నారని, ఆస్పత్రిలో ఫర్నిచర్లను ఏర్పాటు చేసి మిగిలిపోయిన నూతన భవన పనులను పూర్తి చేయాలని వారు సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్, మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య, మల్లికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, కుంచెం శేఖర్, వెంపటి మహేష్, తోటపల్లి బాల నారాయణ,రాంరాజు యశోద, ముత్యాల కేశవులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యం హెూటల్స్ లలో అశుభ్రత, అన్నంలో పురుగులు, బొద్దింకలు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లాలో ఉన్న హెూటల్స్ లలో కనీస శుభ్రత కల్పించకుండా కల్తీ నూనెలు వాడుతూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే విధంగా ఆహారాన్ని తయారు చేస్తూ కస్టమర్ల వచ్చి హెూటల్స్ లలో తింటున్న క్రమంలో ఏవైనా పురుగులు, బొద్దింకలు వచ్చినా కూడా నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్తున్నా యాజమాన్యంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు ఎందుకు చర్యలు చేపట్టడం లేదు.ఫుడ్ సేఫ్టీ అధికారులు మంచిర్యాల జిల్లాలో ఉన్న అన్ని హెూటల్స్ ని తనిఖీలు చేసి చర్యలు తీసుకోని సీజ్ చేయాలని పలువురు హెూటల్స్ లో తిన్న బాధితులు డిమాండ్ చేసినారు



# చిన్న వయసులో ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కింది.

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు20) సూర్యాపేట: చిన్న వయసులో ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందని, ఆయన విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు చేసి ఐటి సాంకేతికత అభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాసు గుప్తా, ఉండ్రుగొండ గిరిదుర్గం చైర్మన్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సూచనల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రమేష్ రెడ్డి నివాసంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ విద్యను దేశాభివృద్ధికి మూల స్తంభంగా భావించి నవోదయ విద్యాలయాలు, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వంటి సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు. అదేవిధంగా దేశానికి (ఐటి) సాంకేతిక పరిజ్ఞానం పరిచయం చేసి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశా రని, ఐటీ ద్వారా యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి యువతను దేశాన్ని పరిచయం చేసిన రాజీవ్ గాంధీకి దక్కిందని అన్నారు. మంత్రివర్గంలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆసియా, ఆఫ్రికా దేశాలతో సంబంధాలను మెరుగుపరిచారని గుర్తు చేశారు. శాంతి ఐక్యమత్య కోసం రాష్ట్రాలను సమన్వయం చేసిన మహెూన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు . అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కోసం అటవీ సంరక్షణ చట్టాలను బలోపితం చేసినందుకు ఎన్నో చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వల్దాస్ దేవేందర్, జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచం అంజయ్య,గుండా ఉదయ్, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, కరుణాకర్ రెడ్డి, ధర్మానాయక్, అజిత్ గర్వాల్, శ్రీకాంత్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పత్తి పంట నష్టం

ప్రజా గొంతుక న్యూస్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని ముర్కుంజాల్, (వల్మూర్) శివారులోని గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి వాగులు పొంగి పొర్లడం వల్ల వరదకు పత్తి పంట వేర్లు కూడుకపోయి నేలమట్టం అయింది. రైతు పేరు మేత్రి. సాయిలు % కిష్టయ్య అనే రైతు పత్తి పంట పూర్తిగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపోయిన పంటలకు అంచన వేసి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.





# తండ్రిని పట్టించుకోని కుమారులపై చర్యలు తీసుకోవాలిబలం బీరప్ప

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):ఆ తండ్రి కి ముగ్గురు కుమారులు తనకు తెలియకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని, వృద్ధాప్యంలో తనను పట్టించుకోకుండా రోడ్డుపాలు చేశారని సంఘటన గట్టుప్పల మండలంలోని నామాపురం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన బలం బీరప్ప బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు తను 9 ఎకరాల 17 గుంటలు భూమి ఉందని, రెండు ఫ్లాట్లు, సొంత జాగా ఉందని తెలిపారు. పెద్ద కొడుకు, చిన్న కొడుకు హైదరాబాదులో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. రెండవ కుమారుడు చాకచక్యంగా , అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ,నన్ను పట్టించుకోకుండా దూషిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా ఇల్లును అక్రమంగా కూలగొట్టి గ్రామపంచాయతీ రికార్డులో నమోదు చేసుకున కానీ రద్దుచేసి నా ముగ్గురు కుమారులకు సమానంగా పంపిణీ చేసి నాకు న్యాయం చేయాలని కోరారు. తన కుమారులు బాగోలు చూడని వారిపై ఉన్న రిజిస్ట్రేషన్ లను క్యాన్సల్ చేయాలని అధికారులను కోరారు. ఈ సంఘటనపై కలెక్టర్ జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, ఎంపీడీవో , ఎస్సై,అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఎంపీడీ, సెక్రెటరీ విచారణ చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి రైతులకు సరిపడా యూరియా సరఫరా సుల్తానాబాద్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణ చుట్టు విద్యుత్ దీపాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. 12 లక్షల 50 వేల రూపాయల నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎన్.ఎస్.టి యంత్రాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం సుల్తానాబాద్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య సహకార సంఘం గోడౌన్ ను, ఎరువుల షాప్ తనిఖీ చేశారు. ఎరువుల విక్రయం వివరాల రిజిస్టర్ పక్కగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఎక్కడ కొరత లేదని, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా రైతులకు అమ్మాలని, ప్రస్తుత అవసరాలకే కొనుగోలు చేయాలని అనవసరంగా యూరియా నిల్వ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమా దేవి, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బోనాల సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మండల కేంద్రంలో అరవింద జూనియర్,నలంద డిగ్రీ కళాశాలలో బోనాల సంబరాలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిక ప్రకృతిని పూజించడం గ్రామదేవతలను పూజించడం ప్రజలను చల్లగా చూడమని గ్రామ దేవతలకు నైవేద్యం పెట్టడమే బోనమని కళాశాల ప్రిన్సిపల్ వల్ల రాజశేఖర్ ఫోను విష్ణుకుమార్ అన్నారు.తెలంగాణ సంస్కృతిని నేటి తరం విద్యార్థులు కొనసాగించాలని అందుకోసమే కళాశాలలో బోనాల పండుగను నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పట్టుచీరలతో అలంకరించుకొని బోనాలలో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ వాలిగొండ శ్రీనివాస్ చిలువేరు దుర్గయ్య కట్టల లింగస్వామి అధ్యాపకులు కడగంచి రాములు నాగలక్ష్మి బాలరాజు సువర్ణ కళావతి శ్రీవాణి శ్రీదేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 22న పనుల జాతర 2025 ప్రారంభం... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆగస్టు 22న పనుల జాతర 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్, ఉపాధి హామీ పథకం , పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా చేపట్టబోయే కొత్త పనులను పెద్దపల్లి జిల్లాలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పనుల జాతర 2025 లో రాష్ట్ర వ్యాప్తంగా 2199 కోట్ల రూపాయల అంచనా తో పనులు ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో పనుల జాతర 2025 కార్యక్రమం కింద 260 పశువుల పాకలు, 26 గొర్రెల షెడ్లు, 65 కోళ్ల ఫారాలు, 13 పాఠశాల మరుగుదొడ్లు, 130 వర్మీ కంపోస్ట్ గుంతలు, 13 చెక్ డ్యాం,1300 వ్యక్తిగత ఇంకుడు గుంతలు, 65 అజోల సాగు, 2 సెగ్రిగేషన్ షెడ్, 2 ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్, 2 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, 27 అంగన్వాడి భవనాలు, 35 గ్రామపంచాయతీ భవనాలు మొత్తం 1940 పనులను 18 కోట్ల 43 లక్షల 24 వేల రూపాయలతో చేపట్టెందుకు ప్రతిపాదించామని అన్నారు. పనుల జాతర 2025 అభివృద్ధి పనులను మార్చి 2026 లోపు పూర్తి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ 81 జయంతి వేడుక

గొల్లపల్లి మండలం ఆగస్టు 20 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రధానిగా వారు చేసిన సేవలు కంప్యూటర్లు,టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశ పెట్టడంతో పాటు,స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు.మరియు ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారావు మాజీ సర్పంచులు ఈర్నాల రాజేశ్వర్ కసారపు అరవింద్ గౌడ్ పురంశెట్టి వెంకటేశం రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ అవునూరి శ్రీధర్ కస్తూరి హరికిరన్ శివరాజం కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్ట ఎల్లయ్యా రామ్మోహన్ రెడ్డి రవి తుల్ల అజయ్ కస్తూరి నారాయణ గడప రవి లాగపతి రెడ్డి తాడురి సత్యనారాయణ దేవరకొండ శ్యామ్ సుందర్ చింతల సత్యం గురిజాల బుచ్చిరెడ్డి నల్ల రాంరెడ్డి సంగెం తిరుపతి బెక్కెం గంగాధర్ బాదినేని రాజయ్య చెవులమద్ది గంగాధర్ చిర్ర దిలీప్ సుదర్శన్ తూర్పతి అంజి భీమా మహేష్ చెవులమద్ది గంగమల్లు కట్కూరి రామయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యకు స్పందించి

## కాలనీలో పర్యటించిన డిప్యూటీ కమిషనర్

-ఎమ్.ఎన్.రెడ్డి నగర్ అధ్యక్షులు సంపత్ గౌడ్ కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ మున్సిపల్ ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించి బుధవారం డిప్యూటీ కమిషనర్ వారి సిబ్బంది ఎమ్ ఎన్ రెడ్డి నగర్ కాలనీ ఫేజ్ – 1 అధ్యక్షులు సంపత్ గౌడ్ తో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకొని సిబ్బందికి తగు సూచనలు చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.... కాలనీలో సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చినట్టు అయితే తప్పకుండా పరిష్కరించడానికి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడుతూ.... ఈ వర్షాకాల సమయంలో ఇంటిలో ఉన్న మొక్కల విషయంలో జాగ్రత్త తీసుకొని ఇంటి ఆవరణలో నీరు పేరుకుపోకుండా చూడాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సంపత్ గౌడ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు గ్రహీత డా: కాయితి శంకర్ ను సన్మానించిన వి హెచ్ పి

జాతీయ కార్యదర్శి కేశవరాజు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 20 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా సీనియర్ జర్నలిస్టు డా.కాయితి శంకర్ కు జర్నలిజం విభాగంలో పేద ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా ఉంటు వివిధ కథనాలు రాసినందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డులను టొలాసా మెక్సికో అమెరికా యూనివర్సిటీ ఈ నెల 17 న షోలాపూర్ లో యూనివర్సిటీ అధికారులు డాక్టర్ కాయితి శంకర్ కు ప్రధానం చేయగా బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక మాధవ నిలయంలో అఖిల భారత విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి ఆకారపు కేశవరావజు డా.కాయితి శంకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నిస్వార్థంగా పేద ప్రజలకు సేవ చేసినపుడే గుర్తింపు వస్తుందని ఈ అవార్డు రావడం చాలా గర్వకారణం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకిసంపూర్ణచారి,బెజ్జెంకిసుభాష్ విహెచ్ పి జిల్లాసహకార్యదర్శి, బొమ్మెర సత్యం సేవా భారతి జిల్లా ప్రముఖ్ , జిల్లా సేవా సహ ప్రముఖ్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల సమస్యలు పరిష్కరించాలి.

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య తహసిల్దార్ కి వినతి పత్రం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలో భూభారతి రైతులు పెట్టుకున్న దరఖాస్తులను పరిష్కరించాలని ప్రభుత్వ భూములను నిరుపేదలకు అందించాలని కోరుతూ మండల సిపిఎం కమిటీ



ఆధ్వర్యంలో తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య సాల్వోజు రామలింగాచారి, కొట్టం యాదయ్య ,చెల్లం ముత్యాలు, నీలకంఠం రాములు ,ఏర్కొండ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలుపుర్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ లో న్యూ మధురాపురి కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ బంగారు



మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి నాయకులు నవారు మల్లారెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, నవీన్ రెడ్డి, వినోద్ నాయక్, పోరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు

## కుటుంబ బాధ్యతలు విస్మరించిన ఉద్యోగికి

# సస్పెన్షన్ జిల్లాకలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తరచుగా గృహ హింసకు పాల్పడుతూ భార్యా పిల్లల బాగోగులు పట్ల శ్రద్ధ వహించని ప్రభుత్వ ఉద్యోగి ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫార్మసిస్టుగా పని చేస్తున్న కె .రవీందర్ భార్యా పిల్లలను పట్టించుకోకుండా వారి పోషణను నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆయన భార్య కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిందని అన్నారు. స్థానిక సఖి కేంద్రం సిబ్బంది భార్యాభర్తల ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రయత్నించగా, కె .రవీందర్ సహకరించలేదని, గృహహింస నిరోధక చట్టం ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ నోటీసులు జారీ చేసినప్పటికీ రవీందర్ కౌన్సిలింగ్ కు హాజరు కాలేదని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు నివేదిక అందించారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల పరివర్తన నియమావళి ప్రకారం భార్య పిల్లల పోషణను నిర్లక్ష్యం చేస్తున్న ఫార్మాసిస్టు కె రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# హాలియాలో 30 పడకల ఆసుపత్రిని

## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ......ఇలా త్రిపాటి

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :ఆగస్టు:20నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుమల మండలం హాలియా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు వారి పరిధిలోని పాఠశాలలు,హాస్టళ్లను రెగ్యులర్గా సందర్శించి విద్యార్థులకు



పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె హాలియాలోని 30 పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొత్త ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఛాంబర్లో ఓపీ, ఏఎన్సీ, మందులు, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు....



# మండలాల్లోఆధార్‌సవరణక్యాంపులు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఆగస్టు 21 నుంచి 23 వరకు 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, పెద్దపల్లి, రామగుండం పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాలలో ఆగస్టు 21 నుంచి 3 రోజుల పాటు ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆధార్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకుని పోషణ్ ట్రాకర్ ఎఫ్.ఆర్.ఎస్ 100 శాతం నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# చిట్యాల గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసిన. జిల్లా కలెక్టర్.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్ తాడ్వాయి మండలకామారెడ్డి 20 ఆగస్ట్ 2025.బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తాడ్వాయి



మండలంలో గల ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిట్యాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ఆకస్మిక తనఖీ చేయడం జరిగింది. ఇట్టి ఆకస్మికతనికిలో భాగంగా జిల్లా కలెక్టర్ చిట్యాలలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో అందుతున్నటువంటి సేవలు గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు మరియు గ్రామస్తులు అందరూ చిట్యాల గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో అందుతున్నటువంటి సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు, వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు మరియు వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచనలు అందించారు అట్లాగే ప్రజలు వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు నిర్ధారించు పరీక్షలకు సంబంధించిన ఆర్.డ్.టి.కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఇట్టి ఆకస్మిక తనిఖీలో డాక్టర్ విద్యా ప్రోగ్రాం ఆఫీసర్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మరియు డాక్టర్ ప్రభు కిరణ్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి దోమకొండ డివిజన్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్వాయి గ్రామంలో ఘనంగా శ్రావణమాసం బోనాల జాతర

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు మండలంలోని పాల్వాయి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా ఊరదేవతలకు నైవేద్యాలు సమర్పించుకుటకు



గ్రామాల్లో మహిళలు బోనాలు ఎత్తుకొని డబ్బు వాయిద్యాలతో గ్రామదేవతలకు తమ కోరికలను నెరవేర్చాలని గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతలను వేడుకొని బోనాలను సమర్పించినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ మంచి కంటి వెంకటేశ్వర్లు వెంకటాపురం అచ్చాలు గట్టుపల్లి మణిపాల్ రెడ్డి రంగరాజు వెంకటేశ్వర్లు మాచిన కొండల్ రెడ్డి జోగు వెంకన్న గిరి వెంకట్ గౌడు బొడ్డుపల్లి ధర్మయ్య సర్పంచ్ బొడ్డుపల్లి సహదేవులు తల్లోజు బ్రహ్మచారి మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ ధన గళ్ళ యాదగిరి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దానగల్ల యాదగిరి ఈరోజు సచివాలయంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలవడం జరిగినది ఆయన వెంట ధూంధాం



తెలంగాణ ఎడిటర్ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు భుషి బాగవంతు కొండ శ్రీనివాస్, మల్లెపాక శంకర్ ,మల్లెపాక శేఖర్ కాంత్ ,రవి గౌడ్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు

# వికలాంగుడికి బ్యాటరీ సైకిల్ మంజూరుచేసినమంత్రిలక్ష్మణ్‌కుమార్

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 20 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ ధర్మారం మండలం సాయంపేట గ్రామానికి చెందిన వికలాంగుడైన సిలువేరి సత్తయ్య గారు బ్యాటరీ సైకిల్ లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా అధికారులతో మాట్లాడి బ్యాటరీ సైకిల్ను మంజూరు చేయించి బుధవారం



రోజున సత్తయ్య గారికి అట్టి బ్యాటరీ సైకిల్ను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అడిగిన వెంటనే స్పందించి సత్తయ్యకు బ్యాటరీ సైకిల్ మంజూరు చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం21 ఆగస్టు2025

# దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఆగస్ట్ 20 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మైలారం గ్రామంలో దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు వివరాల్లోకి వెళితే మైలారం గ్రామానికి చెందిన మూల రాజు యొక్క కిరాణం లో అదే గ్రామానికి చెందిన ఆకారపు కుమారస్వామి అనే వ్యక్తి తను అనుకున్న పథకం ప్రకారం రాత్రి సమయంలో షాపు షట్టర్ తాళం పగలగొట్టి గల్లా పెట్టెలోని పదివేల రూపాయలు దొంగతనం చేయగా మూలరాజు అతనిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కుమారస్వామిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా పరకాల మెజిస్ట్రేట్ అతనికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు మండల ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ దొంగతనాలు చేసేవారు మానుకోవాలని షాపులలో, ఇళ్లల్లో, ఎక్కడైనా దొంగతనాలు చేసినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# యూరియా అందుబాటులో ఉంది







మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక(పాపన్నపేట, ఆగస్టు 20) రైతులెవరూ యూరియా కోసం ఆందోళన చెందవద్దని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. పాపన్నపేట మండలం లక్ష్మీనగర్ లోని ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంటలకు సరిపడ యూరియా,ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆ కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ సతీష్ కుమార్,వ్యవసాయ అధికారి నాగమాధురి,ఏఈవో లు జనార్దన్,నాగరాజు తదితరులు ఉన్నారు

# అనుముల గ్రామంలో ఘనంగా శ్రావణ మాస ఊరబోనాలు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి)షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:20నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల గ్రామంలో శ్రావణ మాస ఊరబోనాల కార్యక్రమంలో పాల్గొన్న హాలియా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్ పర్సన్ పిల్లి చంద్రకళ యొక్క సలహాదారులు పిల్లి ఆంజనేయులు , 9వ వార్డు మాజీ కౌన్సిలర్ తక్కలపల్లి ఎల్లమ్మ యొక్క సలహాదారులు తక్కేళ్లపల్లి సైదుల, అనుముల గ్రామ పెద్దలు కుందూరు శ్యామ్ సుందర్ రెడ్డి, మరియు కుందూరు వెంకట్ రెడ్డి, అనుముల గ్రామ ఆడపడుచులు,గ్రామ పెద్దలు,యువత తదితరులు పాల్గొని అనుముల గ్రామ దేవతలకు తొలి బోనం సమర్పించినారు.




# యూరియా కొరత లేదు అసత్య ప్రచారాలు నమ్మొద్దు

– వ్యవసాయ అధికారి భాస్కర్ ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలంలో యూరియా ఎరువు కొరత లేదని, రైతులు నిర్బంధంగా అవసరానికి తగ్గట్టుగా యూరియా బస్తాలను పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. పోత్కాపల్లి పాక్స్ కేంద్రాన్ని సందర్శించి యూరియా పంపిణీని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ,, “మండలానికి ఈ వానకాలం సీజన్లో సుమారు 1700 మెట్రిక్ టన్నులు (38 వేల యూరియా బస్తాలు) కేటాయించబడ్డాయి. ఇప్పటికే యూరియా సరఫరా కొనసాగుతోంది. ప్రతి రోజు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు స్టాక్ చేరుతోంది. ఇంకా విడతలవారీగా మిగిలిన యూరియా కూడా వస్తుంది” అన్నారు. ప్రస్తుతం పోత్కాపల్లి పాక్స్ తో పాటు కొలనూర్, గుంపుల, గూడెం, ఓదెల, పిట్టల, ఎల్లయ్యపల్లి గ్రామాల్లోని ప్రైవేటు దుకాణాల్లో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు అవసరానికి అనుగుణంగా మాత్రమే బస్తాలను పొందాలని సూచించారు.“సామాజిక మాధ్యమాల్లో యూరియా కొరత ఉందని కొందరు ఆధారంలేని పోస్టులు పెడుతున్నారు. దీని వలన రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఆధారాలు లేని అసత్య ప్రచారాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారు” అని ఆయన హెచ్చరించారు. బుధవారం పోత్కాపల్లి పాక్స్లో 1334 యూరియా బస్తాలు రైతుల అవసరార్థం పంపిణీకి ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా మూడవ దఫా యూరియాను రైతులు నానో యూరియా రూపంలో పిచికారి చేసుకోవాలని సూచించారు.యూరియాను అధిక మోతాదులో వాడడం వలన పంటలకు చీడపీడలు పెరిగి, దిగుబడి తగ్గిపోవడంతో పాటు భూ సారం దెబ్బతింటుందని, తద్వారా భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములు అందకుండా పోతుందని రైతులను జాగ్రత్తపరిచారు.మన మండలానికి కేటాయించిన యూరియా బస్తాలు స్థానిక రైతుల కోసం మాత్రమే వినియోగించుకోవాలని, వాటిని బంధువుల కోసం ఇతర జిల్లాలకు తరలించరాదని హెచ్చరించారు.





# వరల్డ్ మస్కిటో డే సందర్భంగా దోమల నివారణపై అవగాహన కార్యక్రమం... డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమార్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం వరల్డ్ మస్కిటో డే సందర్భంగా పెద్దపల్లి స్థానిక బస్టాండ్ వద్ద దోమల నివారణ చర్యలపై ప్రదర్శన మరియు ప్రజలతో అవగాహన చర్చను వైద్య ఆరోగ్యశాఖ కీటక జనిత వ్యాధుల నివారణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమార్ మాట్లాడుతూ,,“దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు వస్తాయి. వాటి నివారణకు విభిన్న కార్యక్రమాలు చేపడుతున్నాము. ఈ సంవత్సరం ‘దోమల నివారణ చర్యలను ఉధృతం చేద్దాం’ అనే నినాదంతో ముందుకు సాగుతున్నాం” అన్నారు.అలాగే వ్యక్తిగతంగా, సమాజపరంగా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చని సూచించారు.వ్యక్తిగత జాగ్రత్తలు:శరీరాన్ని కప్పే దుస్తులు ధరించడంకిటికీలు, తలుపులకు దోమతెరలు (మెష్) అమర్చుకోవడంసాయంత్రం వేళల్లో తలుపులు, కిటికీలు మూసివేయడంమస్కిటో కాయిల్స్, రిపెలెంట్స్ వాడడంసమాజపరంగా జాగ్రత్తలు:ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు ఉండనివ్వకపోవడం కొబ్బరి చిప్పలు, టైర్లు, సీసాలు, రోల్స్ లాంటి వాటిలో నీరు నిల్వ కాకుండా చూడడం, కూలర్లలోని నీటిని ప్రతిరోజు మార్చడం వారం లో ఒక రోజు డ్రై డే పాటించడం నీటి గుంటలు పూడ్చివేయడం లేదా ఆయిల్ బాల్స్ వేయడం జ్వరం వచ్చిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలను వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. శ్రీరాములు దోమల నివారణ చర్యలను వివరించారు. అలాగే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉమామహేశ్వర్, సబ్ యూనిట్ ఆఫీసర్లు రవీందర్, అంజయ్య, ఇతర వైద్య సిబ్బంది రాజబాబు, అఫ్రోజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అందుకొనే మంత్రి లక్ష్మణ్ కుమార్




జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 20 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ సంక్షేమ శాఖ కార్యదర్శి అలగు వర్షిణి గారు పాల్గొని శాఖ పరమైన వివిధ అంశాలపై మీడియా ప్రతినిధులతో చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి లక్మన్ కుమార్ మాట్లాడుతూ, సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలోని పేదలు, వెనుకబడిన వర్గాలు, షెడ్యూల్డ్ కాస్ట్స్, షెడ్యూల్డ్ ట్రైబ్స్, మైనారిటీలు మరియు ఇతర దరిద్ర రేఖ కింద నివసిస్తున్న కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రత్యేకించి విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు, వసతి సదుపాయాలు మరియు ఆర్థిక సహాయం వంటి పథకాలను మరింత బలపరిచేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.అదే విధంగా, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులపై ఉన్నత స్థాయి సమీక్ష జరిపినట్టు మంత్రి గారు వెల్లడించారు. సంబంధిత నివేదికను త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి, రాష్ట్రానికి రావలసిన నిధులు విడుదలయ్యేలా కృషి చేస్తామని ఆయన స్పష్టంచేశారు.మంత్రి గారు ఈ సందర్భంగా పేర్కొంటూ, గత ప్రభుత్వం కేంద్రం నుండి రావాల్సిన నిధుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని, ఆ కారణంగా పలు సంక్షేమ పథకాల అమలులో ఆటంకాలు కలిగాయని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అన్ని బాకీలు తీర్చించుకునేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

# బుగ్గారంమండలకేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ గజయంతి వేడుక..



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 20 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ బుగ్గారం మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాస్ మాట్లాడుతూ ప్రధానిగా తను చేసిన సేవలు కంప్యూటర్లు,టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశ పెట్టడంతో పాటు,స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు.మరియు ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని వారు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, మండల యూత్ అద్యక్షులు సిగిరి అంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ లు మసర్తి రాజిరెడ్డి, గాడిపెల్లి రాయమల్లు,గ్రామశాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, కుంట మహేష్, కస్తూరీ మల్లేశ్,ఉరిమిట్ల సంతోష్, తాడేపు లింగన్న,సమిత్, బండారి మహేష్,గడ్డం నారాయణ,గట్టు గంగన్న,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన




శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్20 (ప్రజాగొంతుక) : హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసిన చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డిల పాత్ర ఎంతో ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 1994 నుండి 2014 వరకు హైదరాబాద్ నగరాన్ని ఆనాటి ముఖ్యమంత్రులు అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైటెక్ సిటీని నిర్మిస్తున్న సమయంలో చాలామంది అవహేళన చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యో నగరాలతో పోటీ పడుతోందని తెలిపారు. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం చాలా అవసరమని అన్నారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల్లో తెలుగువారు ఉన్నారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ చొరవతోనే ఐటీ రంగంలో చాలామంది రాణిస్తున్నారని వ్యాఖ్యానించారు. అమెరికాలో మన ఐటీ నిపుణులు పనిచేయడం ఆపేస్తే ఆ దేశం స్తంభించిపోతుందని అన్నారు. మన ప్రాంతం విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని నాటి ముఖ్యమంత్రులు పలు విద్యాసంస్థలను నిర్మించారని తెలిపారు. ఇప్పుడు మనం హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడుతుంటే కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారిని ప్రజలే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మూసీ నది ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని ఆయన అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మూసీ నది ప్రక్షాళనతో పాత నగరానికి పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదని విమర్శించారు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. నగర అభివృద్ధికి అడ్డుపడేవారు ఎవరైనా మనకు శత్రువులేనని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో కూడిన ఉద్యోగ భద్రతను ఇచ్చామని తెలిపారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, గంగాధర్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఘనంగా రాజీవ్ గాంధీ 81 జయంతి

## బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోదూరి మహాత్మాచారి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81జయంతి సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోదూరి మహాత్మ చారి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక భారతదేశానికి బీజం వేసిన దార్శనిక నాయకుడి నాయకత్వంలో భారతదేశం సాంకేతిక పరిజ్ఞానంలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. టెలికాం విప్లవం ద్వారా గ్రామీణ భారతదేశాన్ని ప్రపంచంతో అనుసంధానం చేసిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని ఆయన కొనియాడారు. కంప్యూటరీకరణను ప్రోత్సహించి భారతదేశాన్ని సమాచార యుగంలోకి నడిపించారని ఆయన తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, స్థానిక స్వపరిపాలనకుఊతమిచ్చారన్నారు. విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టి యువతకు కొత్త అవకాశాలు సృష్టించడం తో పాటుమహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి సమాజంలో సానుకూల మార్పులు తెచ్చిందని ఆయన చెప్పారు. రాజీవ్ గాంధీ దేశ సేవ కోసం చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,నల్లగొని బాలకిషన్, సిద్ధులు ,సూత్రపు రామకృష్ణ, దేవరకొండ రమేష్, జంపయ్య, గుర్రపు బాలరాజు, అవధూత శ్రీనివాస్, హరి ,రాజయ్య ,ఎండి యూసఫ్ ,మోహన్ రెడ్డి, తమ్మడి మహేందర్, కంఠం కరుణాకర్, జహంగీర్, సందెల రాములు, నర్సిరెడ్డి, కృష్ణమూర్తి ,షాపోద్దీన్, శీను ,రామచంద్రం, ఉప్పలయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు గొడుగులు పంపిణి చేసిన రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్20 (ప్రజాగొంతుక) : లింగంపల్లి డివిజన్, మసీద్ బండ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆర్.కే.వై టీం ప్రధాన కార్యదర్శి గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేదలకు శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ గొడుగులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని నిరుపేదలకు ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గణేష్ ముదిరాజ్ గారినీ అభినందిస్తూ, అలాగే ఇలాంటి ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలలో ఆర్.కే.టీమ్ సభ్యులు ఎల్లప్పుడూ మొదటి వరుసలో ఉంటారని కొనియాడారు. వీటితో పాటు కాలనీలు, బస్తీలలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ఎక్కడైనా సమస్య ఉంది అంటే వెంటనే స్పందించి పరిష్కరించేలా చూడాలని కోరారు, మీకు ఎలాంటి సపోర్ట్ కావాలన్న అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు, అన్ని డివిజన్లలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ లో చేరిన నిష్కల్, వికాస్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, రాజేష్ గౌడ్, జె.శ్రీనివాస్, శివరాజ్, పాపయ్య, పవన్, రాహుల్, హరి, జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికారము సాధించేంతవరకు బీసీ లందరూ ఏకతాటిపై నడవాలి

## ఎమ్మెల్సీ తీర్మారు మల్లన్న



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం బీసీ రాజ్యాధికార సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ నాయకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఇవి రెడ్డి వెలమ పార్టీలని బీసీలకు ఇవి ఎన్నడు న్యాయం చేయాలని అందుకోసమే త్వరలో బీసీల నాయకత్వం లో బీసీల పార్టీ ఏర్పాటు చేయబోతున్నామని మంచిర్యాలలో వందల మంది బీసీల సమక్షంలో ప్రకటన చేసినారు. బీసీల హక్కుల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని, ఇప్పటికైనా మెజార్టీ బీసీ ప్రజలు ఎస్సీ ఎస్టీ వర్గాలను కలుపుకొని పోయి రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారిని స్థాపిస్తామని శపథం చేసినారు. అదేవిధంగా మంచిర్యాలలో గుప్పెడు మంది లేని రెడ్డి వెలమలు ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారని.. ఇక మీదట వాళ్ళ రాజకీయాలను కొనసాగించబోమని రానున్న రోజుల్లో మంచిర్యాల నియోజకవర్గంలో బీసీ బిడ్డను గెలిపించుకుంటామని, అన్నారు. ఈ ఈ సభ జరగకుండా ఎన్నో ఆటంకాలు కల్పించినా కూడా వందలాది మంది బీసీలు రావడం సంతోషిదాయకమని రానున్న రోజులన్నీ బీసీల రోజులని అందుకోసం బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి గ్రామ గ్రామాన బీసీల జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బీసీ బిడ్డ రానున్న ఎన్నికలలో బీసీలకే ఓట్లు వేద్దామని పిలుపునిచ్చాడు. ఈ రాష్ట్రంలో 42 శాతం స్థానిక ఎన్నికలలో సీట్లు ఇస్తామని అన్ని రాజకీయ పార్టీలు చెప్పడం విడ్డూరంగా ఉంది కాంగ్రెస్ పార్టీ కుల జనగణలలో అగ్రకులాలు 15% ఉన్నాయని చెప్పడం జరిగింది. దాని ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికలలో 15% మీ టికెట్లు మీరు తీసుకొని పక్కకు జరగాలని డిమాండ్ చేశాడు. అదే విధంగా అగ్రవర్ణాల్లో పేదల పేరిట 10 శాతం ఉద్యోగ ఉపాధి రంగాలలో అగ్ర కులాలు దోపిడీ చేస్తున్న బీసీ రాజ్యాధికారంలో తొలగిస్తామని. అగ్రకులాలో ఉన్న నాలుగు శాతం పేదలకి ఈ డబ్ల్యూ ఎస్ కేటాయిస్తామని. అదేవిధంగా మహిళా రిజర్వేషన్లలో మా బీసీల వాటాను కూడా తేల్చాలని లేకుంటే బీసీ మహిళలతో సత్తా చాటుతామని రానున్న బీసీ రాజ్యంలో మన బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలు అందరికీ సమన్యాయం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుధ గాని హరిశంకర్ గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేటర్ వట్టే జానయ యాదవ్, శంకర్ గౌడ్, నరసయ్య యాదవ్ బీసీ పొలిటికల్ జేఏసీ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి మహేష్ వర్మ,, మంచిర్యాల జిల్లా బీసీ జెసి అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్, జేఏసీ నాయకులు, బీసీ నాయకులు మంచిర్యాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, యాదబోయిన రాజన్న యాదవ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ , సింగరేణి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బద్రి బుచ్చన్న, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిలకని సుదర్శన్, బీసీ సీనియర్ నాయకులు రాజేశం గౌడ్, కర్నే శ్రీధర్ వెంకటేష్ మధు, బీసీ యువజన నాయకులు ఎండి లతీఫ్, కలువల శ్రీను, బాబు యాదవ్, తీన్మార్ మల్లన్న టీం నాయకులు దీపక్, తదితరులు పాల్గొన్నారు



# యూరియా అందించడంలో విఫలమైనకేంద్రరాష్ట్రప్రభుత్వాలు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని కో-ఆపరేటివ్ సొసైటీ సంఘం గోదాంలో యూరియా సరిపడ పూర్తిస్థాయిలో రాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆధార్ కార్డు ఒకరోజు ఇచ్చి మరో రోజు యూరియా తీసుకుపోవాలని నిబంధనలతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు వ్యవసాయానికి అదును దాటిపోతున్న సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడం వలన రైతులు ఎద్దు వ్యవసాయం విడిచిపెట్టి యూరియా కోసం పడి గాపులు పడుతున్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియాను అందించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి ఉద్యమాలు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి , మిన్నలాపురం ఎల్లయ్య రామగల అశోక్ గంగారమైన సమ్మయ్య రాల బండి కనుక చారి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు





జనగామ జిల్లా. ఆగస్టు20):- జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రమేష్ యాదవ్ సమాజంలో ఉన్నత విలువలకు విలువను ఇస్తూ మునుముందు జర్నలిజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ ఉపాధ్యక్షులు సాంబయ్య రాజు,కోశాధికారి నవీన్ చారి, సహాయ కార్యదర్శులు అప్రోజు, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.